




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

21-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 321, పేజీలు : 10+4 వెల : 6.50



దేశానికే దిక్సూచిగా రాష్ట్రంలో డిజిటల్ విద్యా విధానాన్ని తీర్చిదిద్ది.. స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు కల్పిస్తూ..
వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ, జగన్ మామయ్య అందిస్తున్న కానుక..

## 8వ తరగతి విద్యార్థులకు..

# ఉచితంగా ట్యాబ్‌లు..

రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు
రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ..
నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..




8వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్లినప్పుడు కూడా ఉపయోగపడేలా 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందజేత.. ఇప్పుడు అందించే ట్యాబ్ లలో 11,12 తరగతుల కంటెంట్ కూడా లోడ్ చేసేలా ట్యాబ్ మెమరీ కార్డ్ సామర్థ్యం 256GB కి పెంచి మరీ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### ఉచిత ట్యాబ్‌లలో..

- ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇంగ్లీష్, టోఫెల్ ప్రిపరేషన్‌లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా అన్ని ట్యాబ్‌లలో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) బాట్ (డౌట్ క్లియరెన్స్ బాట్) అప్లికేషన్ ..
- మన పిల్లలు సులభంగా విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి పొందేందుకు వీలుగా డ్యులింగో (DUOLINGO) యాప్ అన్ని ట్యాబ్ లలో ఇన్‌స్టాల్ చేయబడింది..
- ఆన్‌లైన్ తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా ఏర్పాటు..

4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఉచితంగా అందిస్తున్న రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్
ఇక 11, 12వ తరగతులకు కూడా..
తద్వారా కంటెంట్ రూపేణా 34.3 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి..

### ఉచిత ట్యాబ్‌లలో..

- మెమరీ కెపాసిటీ పెంచడంతో పాటు ట్యాబ్ సంరక్షణ కోసం రగ్డ్ కేస్, టెంపర్డ్ గ్లాస్ వంటి అదనపు హంగులు..
- ట్యాబ్ లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్ ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్.. 3 ఏళ్ల పాటు సంపూర్ణ వారంటీ.. ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో లేదా మీ హెడ్మాస్టర్ కు ఇవ్వండి.. ఒక వారంలో రిపేర్ చేసైనా ఇస్తారు లేదా మార్చి వేరేదైనా ఇస్తారు..

## డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ..

## ప్రభుత్వ పాఠశాలల్లో 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.. 45 వేల స్మార్ట్ టీవీలు..

### ఐఎఫ్‌పి లు, స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్:

- డిజిటల్ విధానంలో బోధనకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతి గదిలో ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్, ఏపీ ఎస్ఈఆర్‌టి తయారు చేసిన ఈ-కంటెంట్ తో కూడిన 62వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.
- 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఒకటి చొప్పున దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు ఏర్పాటు..
- ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదుల్లో డిజిటల్ మౌలిక వసతులు మరింత మెరుగుపరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 45వేల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఫైబర్/బ్రాడ్ బాండ్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా వేగంగా అడుగులు..

### ఇంగ్లీషు మీడియం విద్య - సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు:

- పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన.. సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు..

- ఇంటర్నేషనల్ బాకలారియేట్ (IB) గ్లోబల్ బోర్డ్ సర్టిఫికేషన్‌తో అనుసంధానం ద్వారా మన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ కాలేజీల్లో అయినా సీట్లు , ఏ దేశంలో అయినా ఉపాధి సులభంగా దక్కించుకునే అవకాశం.. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా ఫ్యూచరిస్టిక్ స్కిల్స్‌లో భాగంగా IoT, AI, మెషిన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ లిటరసీ, మెటావర్స్, డేటా అనలిటిక్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, LLM, VR, AR వంటి పరిజ్ఞానాన్ని అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### టోఫెల్ పరీక్షలు:

- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది ఇప్పటికే టోఫెల్‌ను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం.. 3వ తరగతి నుంచే తర్ఫీదు ఇస్తూ ప్రతి స్కూల్లో టోఫెల్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ అందజేత.. ఈ మేరకు ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..






శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి..

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి "ఉచిత ట్యాబ్‌ల పంపిణీ" కార్యక్రమాన్ని 21 డిసెంబర్, 2023 ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విద్యారంగంపై చెరగని సంతకం..!

## జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల కాలంలో విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు




**ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల్లో చేసిన వ్యయం...**

**ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి..**

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| **జగనన్న అమ్మ ఒడి**<br>పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067 | లేదు |
| **జగనన్న విద్యా కానుక**<br>ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,367 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| **జగనన్న గోరు ముద్ద** (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..)<br>సంవత్సరానికి దాదాపు రూ.1,900 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్.. ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ, మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 4,417 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరుకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| **పాఠశాలల్లో "నాడు-నేడు"** మొదటి దశ / రెండో దశ<br>మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో<br>రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్)<br>22,344 (స్కూల్స్) | 3,669<br>8,000 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| **వైఎస్సార్ సంపూర్ణ పోషణ**<br>ఏటా రూ.2,200 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,688 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| **స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)**<br>ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32 | లేదు |
| **డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ..**<br>8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో ట్యాబ్‌లు..<br>6వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్..<br>ఇతర పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు.. | 9,52,925<br>(తరగతి గదులు) 62,000<br>(స్కూళ్ళు) 45,000 | 1,306<br>838 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ<br>**జగనన్న విద్యా దీవెన**<br>పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 11,901 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం 2016 నుండి పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| **జగనన్న వసతి దీవెన**<br>వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,276 | |
| **జగనన్న విదేశీ విద్యా దీవెన**<br>QS వరల్డ్, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 408 | 107 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్ల ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| **వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా**<br>చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 46,062 | 349 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | **రూ. 71,017 కోట్లు** | | |

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM


21-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 321, పేజీలు : 10+4 వెల : 6.50



తలావజ్జలకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు 2లో

సంస్కృతంలో ప్రమాణం చేసిన రాజస్థాన్ ఎమ్మెల్యేలు 5లో


# పేద వర్గాలకు ఉన్నత విద్య


బుధవారం జగనన్న విదేశీ విద్యాదీవెన నమూనా చెక్కు విడుదల చేస్తున్న సిఎం జగన్

## జగనన్న విదేశీ విద్యా దీవెన కింద లబ్ధిదారులకు రూ. 41.60 కోట్లు జమ

## సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 11 మందికి రూ. 100 లక్షలు జమ: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు20 ,ప్రభాతవార్త ప్రతినిధి:** పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ లక్షమని, ఇందుకోసం ఎన్ని రూ.కోట్లు వ్యయమైనప్పటికి ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా వారిని ముందుకు నడిపిస్తోందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని రావడం ద్వారా పేద వర్గాలకు చెందిన విద్యార్థులను ఉన్నతస్థాయి వ్యక్తులుగా, నాయకులుగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు,సామాన్య,మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రపంచంలోని అ గ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు.జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ప్రపంచంలోని ఏ విశ్వవిద్యాలయంలోనైనా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. సిఎం జగన్ తన కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన కింద అర్హులైన 390 మంది విద్యార్థులకు కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో రూ.41.60కోట్లు జమ చేసారు. అనుసరణగా జగన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహంకింద సివిల్ సర్వీస్ ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 95మంది,వారిలో మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షల అందచేసే కార్యక్రమాన్ని బటన్ నొక్కి సిఎం జగన్ ప్రారం భించారు. అందుబాటులో ఉన్న విద్యార్థులు,సివిల్ సర్వీసెస్ అభ్యర్థులతో కలిసి వారికి అందిస్తున్న మొత్తానికి గాను రూపొందించిన భారీ నమూనా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల కలెక్టర్లు,ఉన్నతాధికారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ≫7


మహ్మద్ షమీ


చిరాగ్ చంద్రశేఖర్ రెడ్డి, రంకిరెడ్డి సాత్విక్


హమ్మద్ హుసాముద్దీన్

## బాక్సర్ హుసాముద్దీన్‌కు

# అర్జున అవార్డు

## సాత్విక్-చిరాగ్ జోడీకి ఖేల్ రత్న

### జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దేశంలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు ఇచ్చే జాతీయ క్రీడా అవార్డులను కేంద్రం ప్రకటించింది. వీటిలో అర్జున, ఖేల్ రత్న, ద్రోణాచార్య, ధ్యాన్ చంద్ లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు ఉన్నాయి. ఈ మేరకు 2023 సంవత్సరానికి గాను ఈ అవార్డులకు ఎంపికైన వివిధ క్రీడాకారులకు సంబంధించిన జాబితాను బుధవారం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. క్రీడాకారులకు అందచేసే అత్యున్నత పురస్కారమైన ≫7


బుధవారం విజయనగరం జిల్లా పోలపల్లిలో యువగళం ముగింపు సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, హాజరైన జనసందోహం

# టిడిపి, జనసేన పొత్తు చరిత్రాత్మకం

## ఉమ్మడి మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తాం

## రౌడీల రాజ్యంలో నలుగుతున్న ఉత్తరాంధ్ర

## జగన్ విలాసాలకు 500 కోట్ల ఖర్చు

## 'యువగళం' ముగింపు సభలో చంద్రబాబు

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** టిడిపి, జనసేన పొత్తు చారిత్ర్మాకమని , ప్రస్తుతం మన రాష్ట్రానికి ఎంతో అవసరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి లో లక్షలాది మంది జనాలతో యువగళం ముగింపు సభ జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తు వ్యక్తి గత ప్రయోజనాల కోసంకాదని, అయిదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకోసమన్నారు. వైఎస్సార్ అబద్ధాలుస్థంబాలపై నిర్మితమైం ≫7


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న లోకేష్

## తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కొడతాం: లోకేష్

7లో

# 26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'


బుధవారం జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులతో సిఎం జగన్, మంత్రి రోజా

## ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు: సిఎం జగన్

## ముందస్తు ఆరోగ్య రక్షక చర్యల్లో భాగంగా క్రీడలను ప్రమోట్ చేస్తున్నాం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు.ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై క్యాంపు కార్యాలయంలో సిఎం వైయస్ జగన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులతో, ఇతర ప్రముఖులు, అధికారులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మనయువత జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు. మన దేశపు తదుపరి క్రీడా చాంఫియన్‌లుగా మన యువత మారాలన్నారు. ఇందుకు ఆడుదాం, ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు.'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామ, మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఇవి ఉంటాయి, యోగా,టెన్నికాయిట్,మారథాన్ వంటి వాటిని కుడా స్పూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు, 175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312,చివరిగా రాష్ట్ర స్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థాయిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది.

ఈ కార్యక్రమాన్ని డిసెంబరు 26నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.మనం రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలుగా మనం వీటిని చేస్తున్నామన్నారు. మంచి ఆరోగ్యం ఉండాలంటే వ్యాయామం అవసరమన్నారు.ఇది పిల్లలనుంచి పెద్దలకు ఉండాలన్నారు. అందుకు ఆటలు సహకరిస్తాయన్నారు.మనం ఈ కార్యక్రమ ద్వారా గ్రామస్థాయిలో వ్యాయమం, క్రీడలను ప్రమోట్ చేయగలమన్నారు, క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు, మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు.

మన క్రీడాకారులు బాడ్మింటిన్, హాకీ, అర్చరీ, క్రికెట్, కబడ్డీ.చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును పొందారన్నారు.వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని,దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపుఅన్నారు.ఈ క్రీడలకు సంబం ≫7



## 23న వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు

### విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనం

**తిరుమల, డిసెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్ష మార్గం వైకుంఠద్వారం 23వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. ధనుర్మాసంలో ఎంతో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి (23వతేదీ శనివారం), ద్వాదశి 24వతేదీ ఆదివారం కావడంతో లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లుచేపట్టింది. వైకుంఠద్వారం తెరచి ఉంచే 23వతేదీ నుండి జనవరి 1వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ఇప్పటికే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో తిరుపతి లోని 9చోట్ల 90 కౌంటర్లలో ≫7

## వ్యవసాయం, అనుబంధ రంగాలలో

# క్వాలిటీ కౌన్సిల్‌తో ఒప్పందం

## - వ్యవసాయ మంత్రి గోవర్ధన్ రెడ్డి

**విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం అనుబంధ రంగాలలో సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడినడ అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గున్వత్తా సంకల్ప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్‌న్ రెడ్డి మాట్లాడుతూ క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియాలో చేతులు కలపడం ఎంతో సంతోషంగా ఉందని, దీని ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలలో నాణ్యమైన ఉత్పత్తులు సాధించడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండాయా నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ రైతులకు వ్యవసాయ అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులతో సహా వ్యవసాయ దాని అనుబంధ రంగాలతో సంబంధమున్న భాగస్వాములందరకూ క్షేత్రస్థాయిలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక వినూత్నమైన పథకాలను అమలు చేయుట ద్వారా ప్రతి రైతునూ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నవరత్నాలు కార్యక్రమం క్రింద పేదలు ఆపదలోఉన్న వారికి సహాయం చేయడానికి అనేక పథకాలు అమలు చేయుటతో పాటు వ్యవసాయరంగంలో మంచి వ్యవసాయ పద్ధతులు రైతులు అభ్యసించడానికి తద్వారా వారి ఆదాయ స్థాయిలు మెరుగు పరచడానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదని మంత్రి అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా అందిస్తున్నామని, వైఎస్ఆర్ రైతు భరోసా / పిఎం కిసాన్ పథకం క్రింద కౌలు రైతులతో సహా రైతులందరికీ సంవత్సరానికి రూ.13,500/-లు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఉచిత పంటల భీమా పథకం వడ్డీలేని పంట రుణాలను అందిసునతన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయరంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని, దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అనుబంద రంగాలలో సేవా / పంపిణీ వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుచేసిన 10,778 రైతుభరోసా కేంద్రాలద్వారా ప్రతి గ్రామం లోనూ రైతులకు ప్రభుత్వపరంగా అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. ≫9


బుధవారం జాతీయ రహదారిపై రైతులు నిరసన చేస్తున్న దృశ్యం

# రైతుల మహాధర్నా

## మిడుతూరు వద్ద జాతీయ రహదారి దిగ్బంధం

**అనంతపురం, డిసెంబరు 20 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్ద వడుగూరు మండల పరిధిలోని మిడుతూరు వద్ద జాతీయ రహదారిని బుధవారం టిడిపి నేతలు జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్చి రైతులకు సాగును ఇచ్చి ఆదుకోవాలని, పంట నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు జాతీయ రహదారిపై నిరసన చేయడంతో రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు స్తంభించి పోయాయి. పెద్దవడుగూరు మండలంలో దెబ్బతింటున్న మిర్చి పొలాలకు నీళ్లు ఇవ్వాలని, సాగునీరు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యమని టిడిపి నేతలు ఆదోళన చేశారు. తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసి అస్మిత్‌రెడ్డి ≫7

## అధిష్ఠానం నిర్ణయాలతో

# వైఎస్సార్సీలో అలుకలు

## పిలుపును ఖాతరు చేయని వసంత కృష్ణ ప్రసాద్

## అభ్యర్థుల మార్పు ప్రచారంతో తీవ్ర అసంతృప్తిలో నందిగామ, జగ్గయ్యపేట కార్యకర్తలు

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ పార్టీ ఎన్నికలకు సన్నద్ధమవుతూ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు పార్టీలో తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయి,ఈ క్రమంలోనే మైలవరం శాసనసభ్యుడు,మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు కుమారుడు వసంత కృష్ణప్రసాద్‌ను అధిష్టానం ఇప్పటికి మూడు రోజులుగా సిఎంవో కార్యాలయానికి రావాలని కబుర్లు పంపించింది. వసంతను జగ్గయ్యపేట నియోజకవర్గానికి పంపిస్తారనే ప్రచారం విసృతంగా జరుగుతుంది.ఈ క్రమంలో ఆయనను రమ్మని పిలిచినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి.కొంత కాలం నుంచి మంత్రి జోగి రమేష్ ఈ నియోజకవర్గంలో తమ బంధు వర్గాన్నించి ఒకరికి పోటీకి నిలుపుతారనే ప్రచారం జరుగుతుంది.దీనికి తగినట్లుగానే జోగి వర్గీయులకు పచ్చగడ్డి వేస్తే మండే పరిస్థితి ఉంది. దాంతో నియోజక వర్గ రాజకీయాలకు దూరంగా వసంత జరిగారు.హైదారాబాద్‌కు వెళ్ళిపోయారు. దాంతో సిఎం జగన్ వసంతనుపిలిపించి నచ్చ చెప్పిన మీదట తిరిగి ఆయన క్రియాశీలక మయ్యారు.నిజానికి మైలవరానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు రెండు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు.ఒక రకంగా టిడిపికి ఇది మంచిపట్టు ఉన్న నియోజక వర్గం. 1999లో వసంత కృష్ణ ప్రసాద్ నందిగామ నియోజకవర్గంలో దేవినేని రమణ మరణానంతర సానుభూతి పవనాలు బలీయంగా వీస్తున్నప్పటికి కాంగ్రెస్ అభ్యర్థిగా దేవినేని ఉమాపై పోటీ చేసి ఒడిపోయారు. అక్కడ నుంచి ఆయన దేవినేని ఉమాపై గెలుపు కోసం అదును చూస్తూ వచ్చారు. ఆ క్రమంలో నందిగామ 2009 నాటికి రిజర్వుడు కావడంతో అసెంబ్లీ రాజకీయాలకు దూరంగా ఉన్నారు.2014 నాటికి కొంత కాలం తరువాత క్రమంలో టిడిపిలో ఉన్నా ఆ పార్టీలో ఇమడలేక పోయారు. దేవినేని ఉమా కారణంగానే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చినట్లు ప్రచారం జరిగింది.

ఈ క్రమంలో వసంత కృష్ణప్రసాద్ మైలవరం నియోజకవర్గంలో తనకు ఉన్న అపార బంధుత్వాలు,ఆయన నాయనమ్మ మైలవరం నియోజక వర్గ పరిధిలోని ఆమె కావడాన్ని కృష్ణప్రసాద్ పరిగణనలోకి తీసుకుని,అక్కడ నుంచి దేవినేని ఉమాపై వైకాంగ్రెస్ తరపున పోటీ చేస్తానని ప్రకటించారు.ఎన్నికలకు మూడేళ్లకు ముందే నందిగామ(అయితవరం)నుంచి వెళ్లి మైలవరంలో మకాం చేసారు. ఉమా,వసంత ఒకే సామాజిక వర్గాని చెందిన వారు కావడంతో ఆ సామాజిక వర్గం ఉమకే అండగా నిలుస్తుందని అందరు భావించారు. అయితే ఆ సామా ≫9

వార్త

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ షోకాల్డ్

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే!

చేయబోయే పనిని గుర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం.మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మారాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే.మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తున్నది, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా విషయంలో ఉక్కుపాదం మోపాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ అందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. అలాగే ఈరక్కసిని పారద్రోలేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందని కూడా ఆయన ఈ సందర్భంగా వక్కాణించారు. ఆయనే కాదు అంతకుముందు ఉన్న బిఆర్ఎస్ నేతలు ఈ విషయంలో ఎన్నో హెచ్చరికలు చేశారు అయినా ఆశించిన లక్ష్యాలను సాధించలేకపోయారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అలాగని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు.దాడులు చేస్తున్నారు. కోట్లాది రూపాయల మాదకద్రవ్యాలను పట్టుకుంటున్నారు. మొన్న ఆ మధ్య చెన్నైలో ఏకంగా 160 కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడ్డాయి. అంతకుముందు గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో 21వేల కోట్ల రూపాయల విలువైన హేరాయిన్ పట్టుబడింది.నిన్న, మొన్న హైదరాబాద్‌లో కూడా అంతో ఇంతో ఈ మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈరోజు, ఆరోజు అనికాదు. దేశవ్యాప్తంగా చూస్తే ప్రతి రోజూ వేలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. మత్తుపదార్థాలకు భారత్ అతి పెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటియాభై ఎనిమిది లక్షల మంది మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు గత యేడాది కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వేలు నిర్వహించినట్లు పదహారు కోట్ల మంది వరకు మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండు కోట్ల అరవైలక్షల మంది డ్రగ్స్‌కు అలవాటుపడినట్లు ఆ నివేదిక స్పష్టం చేసింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంవైపు నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, మరికొన్ని వ్యాయామ శాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్‌లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగర శివారులోని పారిశ్రామిక వాడలదాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. దేశంలో సరఫరా, వినియోగం అవుతున్న మత్తుమందుల్లో ఐదోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టుబడిన కేసుల్లో తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి.అందుకే పట్టుబడి జైలుకు వెళ్లివచ్చినవారు సైతం మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు.పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈ మత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులు లేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి నిందితులకు శిక్షలు వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది.దర్యాప్తు లోపాల కారణంగా నిందితులు శిక్షల నుంచి తప్పించుకుంటున్నారు. కేసులు నమోదు చేసినప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తుల్లోనూ న్యాయస్థానం ముందురుజువు చేయడంలో ఉండడంలేదనే వాదనను తోసిపుచ్చలేం. డ్రగ్స్‌కు సంబంధించిన కేసుల్లో నిందితులకుశిక్షపడాలంటే ఛార్జ్‌షీట్ పకడ్బందీగా ఉండాలి. న్యాయస్థానాల ఎదుట నిరూపించదగిన సాక్ష్యాలను సేకరించాలి.అందులో విఫలమవుతున్నారనేది రికార్డులే వెల్లడిస్తున్నాయి. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీ వ్యూహాలతో,పదునైన చట్టాలతో అడుగులు వేస్తున్నాయి. చైనా,వియత్నాం, ఇరాన్, థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఉత్తరకొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందు నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి.ఫిలిప్పీన్స్‌లో అయితే ఆ పాలకులు మరోఅడుగు ముందుకు వేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ,నిరోధానికి వేలాది కోట్లడాలర్లు వెచ్చిస్తున్నది. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈమత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మన దేశంలో ఏదో నామమాత్రపు కేసులు,హెచ్చరికలతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నచట్టాలను కూడా సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు.ఫలితంగా మత్తు వ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది.యువతభవితను దెబ్బతీస్తున్న మాదక ద్రవ్యాల సవాల్‌ను రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది. ఈ బాధ్యత ప్రభుత్వంపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు త్రికరణశుద్ధిగా ఈ యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

గతాన్ని సమీక్షించుకొననివాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణకన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.



ఎడిసన్

# కొత్త తరానికి అవకాశం బిజెపికి బలం

**బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో గెలిచి కేంద్రంలో మరొకసారి అధికారంలోకి రావడానికి తన అవకాశాలను సజీవంగా ఉంచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో తెలంగాణలో గెలపు కాంగ్రెస్‌కి ఓదార్పు విజయం, మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్ గఢ్‌లో గెలుపు బిజెపిబలాన్ని పెంచే విజయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమి లలో ఎవరు పైచేయి సాధిస్తార నేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో మరొకసారి విజయం సాధించడానికి మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆ పార్టీ సాధించిన విజయం ఆ పార్టీ బలాన్ని పెంచుతుంది అనటంలో సందేహం లేదు.**



డాక్టర్ తిరునాహరి శేషు

రెండువేల పద్నాలుగు మోడీ నేతృత్వంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో బలైమన పార్టీగా ఎదిగింది. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో అధికారంతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో సంకీర్ణ భాగస్వామ్య పార్టీగా అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి రాజకీయ వ్యూహాలలో భాగంగా కొత్త తరానికి అవకాశం ఇస్తూ మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను ఎంపిక చేసినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికలలో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలిచిన భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రాలలో బిజెపి ముఖ్యమంత్రుల ఎంపికలో అనుసరించిన రాజకీయ వ్యూహంతో బిజెపి దేశవ్యాప్తంగా తన బలాన్నిపెంచుకునే ఎత్తుగడ వేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన భారతీయజనతా పార్టీ రాబోయే లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా సోషల్ ఇంజినీరింగ్‌తో కొత్తతరానికి అవకాశాలు కల్పిస్తూ ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసినట్లు కనిపిస్తుంది. ముఖ్యమంత్రుల ఎంపికలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క ఎత్తుగడ వేసినట్లుగా కనిపిస్తుంది. 2018లో ఈ మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ జయకేతనం ఎగరవేసింది. కానీ నాలుగు నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ దారుణమైన పరాజయాన్ని మూటగట్టుకున్న నేపథ్యంలో బిజెపికి కూడా ఆ పరిస్థితులు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రుల ఎంపికలోజాగ్రత్త పడిందనే చెప్పాలి. ఈ మూడు రాష్ట్రాలలో 66 లోక్‌సభ స్థానాలు ఉంటే 17వ లోక్‌సభలో బిజెపి ఏకంగా 62 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించింది. మళ్లీ 18వ లోక్‌సభకి జరిగే ఎన్నికలలో కూడా ఆస్థాయి విజయాన్ని నమోదు చేయాలనే ఉద్దేశ్యంతోనే భారతీయ జనతాపార్టీ ముఖ్యమంత్రుల ఎంపికలో అనేక కోణాలను పరిశీలించినట్లుగా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి ఎంపికలో కులం వర్గం, ప్రాంతం విద్యార్హతలు ఇమేజ్, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు లాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని బిజెపి చేసిన ఎంపిక ఆయారాష్ట్రాలలో బిజెపిని మరింత బలోపేతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2018లో ఈ మూడు రాష్ట్రాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రుల ఎంపికలో ముఖ్యంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో జ్యోతిరాదిత్య సింధియా, సచిన్ పైలెట్లను ముఖ్యమంత్రులుగా ఎంపిక చేయకపోవడం వలన అటు లోక్‌సభ ఎన్నికల లోను, ఇప్పుడు జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దారుణమైన ఓటమిపాలైన విషయాన్ని గ్రహించిన బిజెపి తన ముఖ్యమంత్రుల ఎంపికలో జాగ్రత్తపడిందనే చెప్పాలి. ఐదు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన శివరాజ్ చౌహాన్‌ని మూడు పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన వసుంధర రాజె సింధియా, రమణసింగ్‌లను కాదని వారి స్థానంలో మోహన్ యాదవ్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ గిరిజన నాయకుడైన విష్ణుదేవ్ సాయి లాంటి కొత్తతరం నేతలను ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసి బిజెపి ఒక ప్రయోగం చేసిందనే చెప్పాలి. ఈ ప్రయోగం రాబోయే లోక్‌సభ ఎన్నికలలో పార్టీ గెలుపుకి సహకరిస్తుందని బిజెపి బలంగా విశ్వసిస్తుంది.





మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపి లోక్‌సభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు పెద్దపీటవేస్తూ ముఖ్యమంత్రులను ఎంపిక చేసినట్లుగా కనిపిస్తుంది. మధ్యప్రదేశ్ లాంటి ఒక బలమైన రాష్ట్రంలో లాడ్లీ బెహన్ లాంటి పథకాలతో ప్రజలలో మంచి ప్రతిష్ట కలిగిన శివరాజ్ సింగ్ చౌహాన్ లాంటి నాయకుడిని కూడా పక్కకు తప్పించి యూపి, బీహార్ లాంటి రాష్ట్రాలలోని బలమైన యాదవ సామాజికవర్గాన్ని తమవైపునకు తిప్పుకోవటం అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవులను కట్టడి చేసే వ్యూహంలో భాగంగా ఓబిసి వర్గానికి చెందిన మోహన్ యాదవ్‌ని మధ్యప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో కూడా మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన రమణసింగ్‌ని కాదని 26 గిరిజన ప్రాబల్యం కల శాసనసభ నియోజకవర్గాల్లో 22 నియోజకవర్గాల్లో బిజెపిని గెలిపించిన నేపథ్యంలో గోండు గిరిజన నాయకుడైన విష్ణుదేవ్ సాయి ఎంపిక, బలమైన రాజపుత్ర వర్గానికి చెందిన మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వసుంధర రాజె సింధియాని కాదని బ్రాహ్మణ వర్గానికి చెందిన భజన్‌లాల్ శర్మని ఎంపిక చేయడంతో సోషల్ ఇంజినీరింగ్‌కి బిజెపి ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో అర్థమవుతుంది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉపముఖ్యమంత్రుల ఎంపికలో సామాజిక సమీకరణాలకి పెద్దపీట వేసి ఉత్తరభారతదేశంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో సానుకూలమైన ఫలితాలు సాధించాలని బిజెపి భావిస్తుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఎంపిక మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోని 149లోక్‌సభ నియోజకవర్గాలపై ప్రభావం చూపుతుందని బిజెపి భావిస్తుంది. 2019లోక్‌సభ ఎన్నికలలో ఈరాష్ట్రాల నుండి బిజెపి గెలిచినా 107 లోక్‌సభ స్థానాలలో తన బలాన్ని నిలుపుకోవాలని బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది. ఉత్తరప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలలో బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా ఆ పార్టీకి అనేక విజయాలను సాధించి పెట్టింది. కానీ బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విఫల ప్రయోగంగా మిగిలిపోయింది. బిసి సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీ బిసి సామాజిక వర్గాలకు ఎక్కువ శాసనసభ స్థానాల కేటాయింపు ఎస్సీ వర్గీకరణ గిరిజన విశ్వవిద్యాలయం సమ్మక్క, సారలక్క పండగని జాతీయ పండుగగా గుర్తింపుని ఇస్తామనే హామీ బిజెపికి ఓట్లను విజయాన్ని సాధించి పెట్టలేకపోయినాయి. బిసి, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల నుండి ఆపార్టీకి వచ్చిన ఓట్లశాతం చాలా తక్కువగా ఉండటం వలన బిజెపి ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటకలో అధికారం కోల్పోవడం తెలంగాణలో ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడం భారతీయ జనతాపార్టీని కలవరపెడుతుంది. దక్షిణాది రాజకీయాలను అర్థంచేసుకోవడంలో బిజెపి అధినాయకత్వం సక్సెస్ కాలేదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. దక్షిణ భారతంలోని ఐదు రాష్ట్రాలలో ఉన్న 129 లోక్‌సభ స్థానాలలో ప్రస్తుతం ఉన్న 29లోక్‌సభ స్థానాలను నిలబెట్టుకోవడంతోపాటు అదనంగా మరిన్నిస్థానాలను గెలుచుకోవాలనే బిజెపి ఆశలు నెరవేరే అవకాశాలు కనిపించడంలేదు. బిజెపి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలుపు ఆపార్టీ కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందనే అభిప్రా యానికి బలం చేకూర్చుతుంది. కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అధికారాన్ని కోల్పోవడం, మధ్యప్రదేశ్‌లో ఆశలు గల్లంతవటం ఆ పార్టీపైనే కాదు కాంగ్రెస్ పార్టీ ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలలో వ్యవహరించిన తీరుతో ఇండియా భాగస్వామ్య పక్షాలలో కూడా అసంతృప్తికి కారణమైంది.ఇప్పటికే సమాజ్‌వాది పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నితీష్‌కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలితో అసంతృప్తిగాఉన్నారు. మరొకవైపు బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో గెలిచి కేంద్రంలో మరొకసారి అధికారంలోకి రావడానికి తన అవకాశాలను సజీవంగా ఉంచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో తెలంగాణలో గెలపు కాంగ్రెస్‌కి ఓదార్పు విజయం, మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్ గఢ్‌లో గెలుపు బిజెపిబలాన్ని పెంచే విజయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమి లలో ఎవరు పైచేయి సాధిస్తార నేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో మరొకసారి విజయం సాధించడానికి మధ్యప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆ పార్టీ సాధించిన విజయం ఆ పార్టీ బలాన్ని పెంచుతుంది అనటంలో సందేహం లేదు.

# తెలంగాణ ప్రభుత్వానికి కొత్త పథకం తెచ్చిన తంటా!

శిరందాసు నాగార్జున

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఓ కొత్త పథకం పెద్ద తంటా తెచ్చిపెట్టింది. ప్రభుత్వ పథకాల వల్ల ఎక్కువ మంది లబ్ధిపొందుతారు. సాధారణంగా ఆ పథకం పరిధిలోకి రానివారు కొందరు ఈర్ష్యపడుతుంటారు. అంతేకానీ ఎవరూ నష్టపోరు. అయితే ఈ పథకం ఒక వర్గానికి తీవ్ర నష్టం కలిగించింది. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో భాగంగా 'మహాలక్ష్మి' పథకం ప్రకటించింది. ఇందులో తెలంగాణ మహాలక్ష్మి ఆర్థిక సహాయం పథకం, తెలంగాణ మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం, తెలంగాణ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మూడు ఉన్నాయి. అందులో మొదటగా 'ఉచిత బస్సు ప్రయాణ పథకం'ని ఈ నెల 9న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహిళలు అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఈ పథకం ద్వారా బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ అందరూ తెలంగాణ అంతటా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకాన్ని 7,290 బస్సులకు వర్తింపచేస్తున్నారు. దీనికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎక్కువ మంది బస్సులు మాత్రమే ఎక్కుతున్నారు. మెట్రో రైళ్లు, ఆటోలు ఎక్కేవారు బాగా తగ్గిపోయారు. దీంతో బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసి పోతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం గురించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రతిరోజూ టిఎస్ఆర్‌టిసి బస్సుల్లో ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల ఆక్యుపెన్సీ పెరుగుతుందన్నారు. ఈ పథకం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య యేడాదికి 40శాతం నుంచి 55 శాతానికి పెరుగుతుందని అంచనా. ఇంతవరకు బాగానే ఉంది. మహిళలందరూ ఎక్కడం వల్ల ఆటోలు ఎక్కే మహిళలు లేరు. రాష్ట్రంఅంతటా





ఇదే సమస్య. ఈ పథకం వల్ల తాము ఉపాధి పోయి వీధి నపడుతున్నామని ఆటోడ్రైవర్లు ఆందోళనకు దిగారు. మహిళలందరూ ఆర్టీసీ బస్సులు ఎక్కితే, ఎన్నో ఏళ్లుగా ఆటోలనే నమ్ముకున్న తాము బతికేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కుటుంబాలతోసహా రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోతున్నారు. ఈ పథకం మహిళలకు మంచిదైనా, తమకు కష్టాలు తెచ్చిపెట్టిందని గగ్గోలు పెడుతున్నారు. ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షలకుపైగా ఉంటారని ఒక అంచనా. తమ ఇళ్ల అద్దెలు, పిల్లల చదువులకు ఫీజులు ఎలా కట్టాలని ప్రశ్నిస్తున్నారు. ఇంతకుముందు విద్యార్థుల బలిదానాలు జరిగాయని, ఇప్పుడు ఆటోడ్రైవర్ల బలిదానాలు జరగాలా? అనివారు ప్రశ్నిస్తున్నారు. ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకం రద్దుపై పునరాలోచన చేయాలి. లేకపోతే డ్రైవర్లపై ఉన్న అన్ని రకాల ట్యాక్స్‌లను రద్దు చేసి, తమకు ప్రతినెలా రూ.20వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆటో రిక్షా కోసం రోజుకు రూ.400 అద్దె చెల్లించాలని, డీజిల్, పెట్రోల్ కోసం మరో రూ.400 ఖర్చు చేస్తున్నామని, ఇప్పుడు తమ సంపాదన పడిపోయిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పథకం వల్ల ఎన్నడూ లేని మరో సమస్య వచ్చి పడింది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమను అన్ని రకాలుగా ఆదుకోవాలని,ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కొన్ని సీట్లు కేటాయించాలని పురుషులు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలతో బస్సులు నిండిపోతున్నాయి. కర్ణాటకలో మాదిరిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర డ్రైవర్ల సంఘాల జెఏసీ కన్వీనర్ డిమాండ్ చేశారు.వాహన రంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# ప్రజావాక్కు



### భద్రతా వైఫల్యం బాధ్యతారాహిత్యం

**ఒకేసారి** 78మంది ఎంపిల సస్పెన్షన్ వేటుతో పార్లమెంటు చరిత్ర సృష్టించింది.ఇంతవరకూ 1989లో63 మంది సస్పెండ్ కావడం రికార్డు.ఇప్పుడు ఈ78 మందితో కలిసి ఈ శీతాకాల సమావేశాల్లో 92 మంది సస్పెండ్ అయినట్టు. ఈసంఖ్య 2014 నుండి ఈ సమావేశాల ముందు వరకూ సస్పెండ్ అయిన సభ్యుల సంఖ్యకు దాదాపు సమానం. వారి సంఖ్య 94. వెరసి పార్లమెంట్ ఒక కొత్త సంప్రదాయానికి తెరతీసింది. సభకు ఆటంకం కలిగించే వారిని, సస్పెండ్ చేయక తప్పని పరిస్థితుల్ని కల్పించే వారిపై ఈ బహిష్కరణ వేటు వేయక తప్పదు. అయితే అది ఆఖరు ప్రయత్నం కావాలి. మిగతా అన్ని దారులూ అంటే చర్చించడం, ఒక అడుగు వెనక్కి తగ్గడం ద్వారా ఒప్పించడం లాంటి ప్రయత్నాలు జరగాలి. ఎలాగైనా పార్లమెంట్ చర్చలు కొనసాగించడం ప్రాధమ్యం కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రశ్నించేహక్కు ఉండాలి

**ఓటుహక్కు** వినియోగించుకుని కోరుకున్నప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలుతీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏవర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసంపోరాడడం, ఉద్యమాలు చేయడం సహజమే. సహేతుకమే.అలాచేయకపోయి ఉంటే నేటికివిదేశీ పాలనలో వారి దాస్యశృంఖలాలలోనే మగ్గుతుండేవాళ్లం.స్వాతంత్య్ర సమరయోధులెందరో అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధిం చబట్టే నేడు స్వాతంత్య్రవాయువులుపీల్చగలుగుతున్నారు.ప్రశ్నలకుసమాధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బస్సుఛార్జీలపై పునరాలోచించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 9 డిసెంబరు 2023వ తేదీ నుండి కల్పించడం జరిగింది. దీనివల్ల మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డుచూపించి రాష్ట్రంలోని ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయవచ్చు.గతంలో ఆర్టీసీ సంస్థ నష్టాలలోఉంది.ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా కాపాడుకోవడానికి బస్సు ఛార్జీలను తగ్గించడంవలన కానీ 50శాతం టికెట్ తీసుకుంటేసంస్థకు కొంత ఆర్థికభారం తగ్గుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

**ఎదుటివ్యక్తిని** కూర్చోమని చెప్పడం మన భారతదేశ సంప్రదాయం. ఇది మన సంస్కృతిలో ఒక భాగం. ప్రజలు తమ పనులకోసం,వారికున్న సమస్యల పరిష్కారాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు అక్కడవారు కూర్చోవడానికితగిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలు వారి పనులకోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఒక్కోసారి సంబంధిత అధికారులు సమయానికి ఉండకపోవచ్చు. లేదా వేరే అత్యవసర పనుల్లో నిమగ్నమై ఉండొచ్చు. అలాంటి సమయాల్లో వచ్చినవారు అక్కడే వేచి చూడాల్సి ఉంటుంది. అయితే వచ్చినవారు కూర్చోవడానికి సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రకమైన సమస్యలు కొన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో దర్శనమిస్తున్నాయి. కావునా అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలు వచ్చినప్పుడు వారు కూర్చోవడానికి సరైన సౌకర్యం కల్పించాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి.కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చలికాలాలు మనుషులను గజగజగ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి.ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఒకవిధంగా చెప్పాలంటే ఇలాంటిప్రతికూల వాతావరణ గందరగోళ పరిస్థితులు ఏర్పడటానికి గలప్రధాన కారణాలను గురించి విశ్లేషిస్తే జనాభా పెరుగుదల, పారిశ్రామిక విప్లవ ఫలితంగా అడవుల నరికివేత, వ్యవసాయం సహా రకరకాల అవసరాల కోసం పశుపోషణ పెరుగుదల, మోటారు వాహనాల ఉత్పత్తి వినియోగం పెరగడం, పెట్రో ఉత్పత్తుల పెరుగుదల.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల

### గోహింస మహాపాపం

**గోమాత** దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవును చూసి తృప్తిపడుతుంటారు.భూమాతలాగా ఆవు కూడా ఎంతో శాంతమైనది.మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమయం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

లకావత్ చిరంజీవి నాయక

విద్యార్థులకు జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది. జీవితంలో విద్యార్థి దశ మరవలేనిది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణిం చాలి. ప్రతి ఒక్కరూ నిరంతరం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటారు. కావున ప్రతి ఒక్కరిని విద్యార్థి లాగే భావించాలి. కానీ నేడు పాఠశాలలో కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో చదివే వారిని విద్యార్థులు అని పిలుస్తు న్నారు. పూర్వకాలంలో బాలలకు ఐదేళ్లు నిండితేనే పాఠశా లలో వేసేవారు. ఇప్పుడు పట్టుమని రెండేళ్లు కూడా నిండ కుండానే బచ్‌పన్, కిండర్, గార్డెన్,ప్లే కాన్సెప్ట్ లాంటి బడు లలో వేస్తున్నారు. ఒకప్పుడు ఐదవ తరతగతి దాటితేనే ఆరవ తరగతి ఇంగ్లీష్ విద్య అందుబాటులోకి వచ్చేది.వారు చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమవుతున్నా రు. బుడిబుడి అడుగులు కూడా వేయలేని వయసులో బడిబాట పట్టి పసివయసులోనే విద్యార్థిగా మారుతున్నా డు.పలక బలపం పట్టి అఆ ఇఈలు దిద్దే చేతులు పెన్ను పేపరు పట్టి ఎబిసిడిలు రాస్తున్నారు. బడిబాట పట్టి విద్యా ర్థులుగా మారుతున్నారు. అమ్మా.. ఆవు అంటూ పలికే నాలుకలు.. ఎఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్ అనే దశకు ఎదుగుతున్నారు. పలక, బలపం మాయమై పెన్ను పేపరుతోనే చదువులు మొదలువుతున్నాయి. జర్మనీ నియంత హిట్లర్ సామ్రాజ్యం విస్తరణ కాంక్షతో పొరుగు దేశాల మీద దాడి చేసేవారు జకోస్లోవేకియాలోని ప్రాగ్ నగరంలోని ఉన్న విశ్వవిద్యాలయానికి నాజీ సేవల ప్రవేశాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. దీంతో నాజీలో అక్కడ మరణకాండని సృష్టించి పదిమంది విద్యార్థి నాయకులను పొట్టన పెట్టు కున్నారు.మరో 1,200మంది విద్యార్థులను కాన్సంట్రేషన్ క్యాంపునకు తరలించినారు. ఆ తర్వాత మూడేళ్లకు లండన్ లో సమావేశమైన అంతర్జాతీయ విద్యార్థుల సమైక్యమండలి నాటి వీరోచిత విద్యార్థుల పోరాటానికి, వారి బలిదానానికి గుర్తుగా ఏర్పాటుచేశారు.అప్పటి నుంచి సోవియట్, యూనియన్ దీనిని ప్రతి యేటా ఘనంగా నిర్వహిస్తుంది.విజ్ఞానం కోసం తపించే వారంతా నిజమైన విద్యార్థులని నేడు ప్రపంచమంతా అంగీకరిస్తుంది. విద్యకు వయసుతో సంబం



ధం లేదు. మన దేశంలో పురాతన శాసనాల గురించి ప్రాచీన గ్రంథాల గురించి చరిత్ర, ఆర్కియాలజీ అంశాలలో కృషి చేసి పేరెన్నిక గన్న చాలా మందికి డిగ్రీలు చేప్పటినప్పటికీ వారు ఆయా అంశాలలో నిష్ణాతులు నిత్యవిద్యార్థులు శ్రమిస్తూనే ఉంటారు. వయోజన విద్య,యువ విద్య, బాలల విద్య, ఇలా విద్యపేరిట అనేక పథకాలు అమలులో ఉన్నాయి. కృషి,పట్టుదల, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఉండవలసి లక్షణాలు. పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడం నేర్చుకోవాలని తపన ఉండాలి. విద్యతోపాటు సాంస్కృతిక, కళారంగాలలో రాణించాలి.నేడు ట్విట్టర్‌లో ఉంటూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. దేశభక్తి సన్నగిల్లింది. విదేశీసంస్కృతి అలవాటయింది. పార్కులు, పబ్బులు అంటూ విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం, తల్లిదండ్రులను దూషించడం పరిపాటిగా మారింది. జల్సాలకు అలవాటు పడి పార్టీలు చేసుకోవడం, మద్యం సేవించడం తినడం, పేకాడడం, బెట్టింగ్ లాంటివి ఎక్కువవుతున్నాయి. నాయకత్వ లక్షణాలు లేకుండా పోతున్నాయి. దేశమంటే మట్టికాదు మనుషులు తోటివారిని ప్రేమగా, ఆప్యాయంగా, గౌరవంగా చూడాలి. ఒక లక్ష్యం ఏర్పరుచుకొని దానిని చేరుకోవడానికి నిరంతరం విద్యార్థులు కృషి చేయాలి. స్వామి వివేకానంద బోధనలను అధ్యయనం చేయాలి.మహనీయుల గాథలను చదవాలి. సేవ చేయడం అలవాటు చేయాలి. ప్రతి సెకను విలువైనదిగా భావించాలి. విజయం సాధించాలి. ఈ దేశ భవిష్యత్తు మీ మీదనే ఉందని గుర్తించాలి. విద్యార్థులు ఒకప్పుడు ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు చదవాలంటే మహా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. మారిన కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రొఫెషనల్ విద్యలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరుస్తున్నారు. విజ్ఞానం సంపాదించడం, అది కూడా సక్రమ మార్గంలో ఉండడం, కృషి, పట్టుదల, క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు.పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు. తాను సమాజానికి ఉపయోగపడతారు. విద్యార్థులు విద్యార్థి దశను వృధా చేయకుండా జీవితానికి పూలబాట వేసుకునేందుకు వినియోగించుకోవాలి. అదే విధంగా అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి.

# ప్రజాస్వామ్యాన్ని బలి చేయొద్దు

## ఎంపీల సస్పెన్షన్‌పై సోనియాగాంధీ

## చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తితే వేటు వేస్తున్నారని అభియోగం



**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఊపిరి ఆడకుండా చేస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ విమర్శించారు. మునుపెన్నడూ పార్లమెంట్ నుంచి ఈ స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయలేదనిన అన్నారు. అది కూడా సహేతుకమైన, చట్టబద్ధమైన డిమాండ్‌ను లేవనెత్తినందుకు వేటు వేశారని దుయ్యబట్టారు. పార్లమెంటులో సభ్యుల సస్పెన్షన్లను ఉద్దేశించి బుధవారం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటులో సోమవారం రికార్డు స్థాయిలో 78 మంది లోక్‌సభ సభ్యులు సస్పెండ్ కాగా మంగళవారం మరో 49 మందిపై వేటువేసిన విషయం విదితమే. గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సస్పెండయ్యారు. డిసెంబరు 13న పార్లమెంటులో జరిగిన అలజడి సంఘటన క్షమించరానిదని సోనియా గాంధీ అన్నారు. దీన్ని ఎవరూ సమర్థించలేరని తెలిపారు. అయితే దీనిపై స్పందించడానికి ప్రధానమంత్రి మోడీకి నాలుగు రోజుల సమయం పట్టిందని విమర్శించారు. అది కూడా ఇంత గంభీరమైన విషయంపై ఆయన తన అభిప్రాయాలను పార్లమెంటు వెలుపల వ్యక్తం చేశారని తెలిపారు. ఇది సభను అపహాస్యం చేయడమేనని విరుచుకుపడ్డారు. దేశ ప్రజల పట్ల ఆయన నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇది నిదర్శమని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి కొన్ని కీలక బిల్లులకు ఈ పార్లమెంట్ సెషన్‌లో ఆమోదం లభించాయని సోనియా గాంధీ గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశభక్తులను కించపరిచేందుకు కొంత మంది చరిత్రను వక్రీకరించి, చారిత్రక వాస్తవాలను కప్పిపెడుతూ నిరంతర దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి యత్నాల్లో ప్రధానమంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి యత్నాల్లో ప్రధాన మంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి చర్యలకు బెదరబోమని, నిజం చెప్పేందుకు నిరంతర పట్టుదలతో కృషి చేస్తామన్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి నిరాశ కలిగించిందని చెప్పేసి ఊరుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే పార్టీ పేలవ ప్రదర్శనపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఓ దశ సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఓటమికి గత కారణాలేంటో విశ్లేషించారని వెల్లడించారు. తాము అనేక కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో వాటన్నింటినీ అధిగమిస్తూ ముందుకెళ్తామని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో 'ఏకపార్టీ పాలన' నెలకొల్పాలని ప్రధాని మోడీ, బిజెపి భావిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అందుకే పార్లమెంటు నుంచి ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి నుంచి ప్రకటన కోరినందుకు 141 మంది సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. మరోవైపు నిందితులు సభలోకి చొరబడడానికి కారణమైన బిజెపి ఎంపీని ఇప్పటి వరకు ప్రశ్నించలేదన్నారు. పటిష్ట భద్రత ఉన్నా, దుండగులు లోపలికి ఎలాప్రవేశించగలిగారని నిలదీశారు.



## లాండ్ ఫర్ జాబ్స్ కేసులో

# లాలూ, తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో బీహార్ మాజీ సిఎం, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు, ఆర్జేడీ మంత్రి తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఈ నెల 22న తేజస్విని, 27న లాలూను తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది.

2004 నుంచి 2009 వరకు యూపిఎ ప్రభుత్వంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో నిబంధనలు ఉల్లంఘించి, ఎలాంటిప్రకటనలు, పబ్లిక్‌నోటీసు లేకుండా అనుకూలమైన వారిని రైల్వేలో నియమించారని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్ లోని వివిధ రైల్వే జోన్స్‌లో కొంతమంది పాట్నా నివాసితులకు ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నాయి. క్విడ్ ప్రోకో కింద ఆ అభ్యర్థులు లాలూ కుటుంబానికి చాలా తక్కువ ధరకు భూమిని అమ్మినట్లు అభియోగాలు మోపాయి.

అయితే ఈ ఆరోపణలను లాలూ కుటుంబం ఖండించింది. కాగా, ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ రెండు నెలల కిందట రెండో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే లాలూ యాదవ్, ఆయన భార్య, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమారుడు తేజస్వి ఢిల్లీకోర్టును ఆశ్రయించారు. అక్టోబర్‌లో వారికికోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ మంజూరైన రెండు నెలల తర్వాత లాలూ, తేజస్వికి తాజాగా ఇడి సమన్లు జారీ చేసింది.



## పార్లమెంట్‌లో నిరసన ఘటన.. ఉపరాష్ట్రపతికి మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన నిరసన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్నికైనా ప్రజా ప్రతినిధుల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఇతరుల మర్యాదకు భంగం కలిగించేలా ఉండకూడదని హితవు పలికారు. అలాగే ఈ ఘటనపై ప్రధాని మోడీ కూడా తనకు ఫోన్ చేశారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. దానిపై మోడీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని ట్విటర్ వేదికగా తెలియచేశారు. 'పార్లమెంట్ ప్రాంగణంలో చోటు చేసుకున్న నిరసన ఘటనపై ప్రధాని మోడీ నాకు ఫోన్ చేశారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎంపీలు వ్యవహారించిన తీరుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 20యేళ్లుగా తానుకూడా అలాంటి అవమానాలే ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కానీ పార్లమెంట్ వేదికగా రాజ్యాంగ పదవిలో ఉన్న వారి విషయంలో ఇలా జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.

ఈ ఘటన నా కర్తవ్య నిర్వహణను అడ్డుకోలేదని మోడీకి వెల్లడించాను ఇవన్నీ నా మార్గాన్ని మార్చలేవని, నేను రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాను అని ధన్‌ఖడ్ ట్వీట్‌లో వెల్లడించారు. పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌తో ఉభయసభలు దద్దరిల్లడంతో గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సభ్యులు సస్పెండ్ అయ్యారు. దీనిపై విపక్షాలు భగ్గుమన్నాయి. సస్పెన్షన్ల అనంతరం విపక్ష సభ్యులు పార్లమెంటు భవన మెట్లపై కూర్చొని నిరన తెలిపారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ తృణమూల్ నేత కల్యాణ్ బెనర్జీ చేసిన హాస్య ప్రదర్శనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విడియో తీశారు. కొందరు నేతలు స్పీకర్‌ను అనుకరించారు. ఈఘటన తనను బాధకు గురి చేసిందని ధన్‌ఖడ్ తప్పుబట్టారు. మరోపక్క టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీపై కేసు నమోదైంది. న్యాయవాది అభిషేక్ గౌతమ్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు.

# ట్రంప్ పోటీలో లేకపోతే..

## కొలరాడో తీర్పుపై వివేక్



**వాషింగ్టన్, డిసెంబరు 20:** రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా తనపై అనర్హత వేటు వేస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీరుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా అధ్యక్షుడు జో బైడెన్ కుట్రేనని మండిపడ్డారు. మరోవైపు ఈ తీర్పుపై రిపబ్లికన్ నేత, అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న వివేక్ రామస్వామి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ట్రంప్ పోటీలో లేకపోతే, తాను కూడా వైదొలుగుతానని ప్రకటించారు. 2021 నాటి యుఎస్ కేపిటల్ భవనంపై దాడిని ట్రంప్ ప్రేరేపించిన కారణంగా కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా ఆ రాష్ట్ర సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం విదితమే. దీనిపై భారత సంతతి నేత వివేక్ రామస్వామి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ట్రంప్‌ను పోటీపడేందుకు అనుమతించకపోతే నేను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతా. అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ఇతర రిపబ్లికన్ నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఇదేవిధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నా. లేదంటే ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు మౌనంగా సమర్థించిన వారవుతారు. ఇలాంటి తీర్పుల కారణంగా దేశం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది' అని రామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎన్నికల పోటీ చేయకుండా నన్ను నిలువరించేందుకు జో బైడెన్, ఆయన సమూహం చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదు. అధ్యక్ష ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని తీవ్రస్థాయిలో ఉల్లంఘిస్తున్నారు.

జో బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు. మేం ఘోరంగా ఓడిస్తామని వారికి తెలుసు. అందుకే చట్టసంస్థలను ఆయుధాలుగా చేసుకుని ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారు' అని ట్రంప్ మండిపడ్డారు. వచ్చే యేడాది మార్చిలో కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ బ్యాలెట్‌లో ట్రంప్ పోటీచేయకుండా కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టాలని కలలుకంటున్న ట్రంప్‌కు ఈ తీర్పు గట్టి షాకిచ్చింది. అయితే దీనిపై తాము అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు ట్రంప్ అటార్నీ వెల్లడించింది. తీర్పును సవాల్ చేసేందుకు వచ్చే యేడాది జనవరి 4వ తేదీ వరకు ట్రంప్‌కు అవకాశం ఉంది.

# ఇటలీ ఆలోచనా ధోరణి భారత్ చట్టాలను అర్థం చేసుకోలేదు

## కేంద్ర మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** వలస పాలన నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో తీసుకువచ్చిన మూడు బిల్లులు మానవ కోణంలో నేర న్యాయవ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకువస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. పెనాల్టీల విధింపుతో సరిపెట్టకుండా నూతన బిల్లులతో న్యాయం జరుగుతుందని చెప్పారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చకు హోం మంత్రి బదులిస్తూ ఈ మూడు ప్రతిపాదిత చట్టాలు ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనాన్ని కలిగి ఉన్నాయని, దేశద్రోహాన్ని నేరంగా పరిగణిస్తూ రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలు పేరుతో కొత్త సెక్షన్‌ను ప్రవేశపెడుతున్నాయని షా చెప్పారు. ఈ మూడు బిల్లుల ముసాయిదాపై సమగ్రంగా చర్చించిన అనంతరమే సభ అనుమతి కోసం ప్రవేశపెట్టామని అమిత్ షా పేర్కొన్నారు. ప్రస్తుత నేర చట్టాలు ఐపిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ న్యాయం అందించేందుకు బదులు శిక్షించే ఉద్దేశంతో వలసవాద ధోరణికి అద్దం పడతాయని, ఈ మూడు ప్రతిపాదిత బిల్లులతో భారత ఆలోచనా ధోరణికి అద్దం పట్టేలా న్యాయ వ్యవస్థను నెలకొల్పేలా రూపొందాయని చెప్పారు. ఈ మూడు ప్రతిపాదిత నేర చట్టాలు ప్రజలను వలసవాద ఆలోచన, దాని సంకేతాల నుంచి బయటపడేస్తాయని హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు.

# యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేం: జెలెన్‌స్కీ



**కీవ్, డిసెంబరు 20:** రష్యాతో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. యుద్ధం కోసం ఐదు లక్షల మంది ఉక్రెయిన్ పౌరులను సైన్యంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలిపారు. దీనికి ప్రజా మద్దతు ఉండదని సైన్యంతో చెప్పినట్లు వెల్లడించారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై రెండేళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగా ఆయన విదేశీ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 'రష్యాతో యుద్ధం వచ్చే యేడాది ముగుస్తుందా? అన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరు. ఉక్రెయిన్ ప్రజలు, సైనిక కమాండర్లు, మాకు మద్దతు తెలుపుతున్న పశ్చిమ దేశాల మిత్రులకు కూడా తెలియదు.

అయితే యుద్ధంలో మా లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు వేయబోం' అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయంపై స్పందిస్తూ, వాషింగ్టన్‌పై పూర్తి విశ్వాసం ఉందని, తమకు ద్రోహం చేయదని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. వచ్చే యేడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు చేస్తున్న సాయంపై డెమోక్రటిక్, రిపబ్లికన్ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉక్రెయిన్‌పై ప్రతికూల ప్రభావం చూపుతాయని జెలెన్‌స్కీ అన్నారు. కొద్ది రోజుల క్రితం మాస్కో వేదికగా నిర్వహించిన వార్షిక మీడియా సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక విషయాన్ని వెల్లడించారు. రష్యాకు చెందిన దాదాపు 6.17 లక్షల మంది సైనికులు ప్రస్తుతం యుద్ధభూమిలో ఉన్నారన్నారు. వారిలో దాదాపు 2.24 లక్షల మందిని సుశిక్షిత సైనిన బలగాలతో కలిసి పోరాడేందుకు వీలుగా సమీకరించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు ప్రకటన చర్చనీయాంశమైంది.

# విపాసనకు కేజ్రీవాల్

## నేటి ఇడి విచారణకు ఆప్ అధినేత డుమ్మా?

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి గురువారం జరిగే ఇడి విచారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజర్ అవుతున్నట్లు సమాచారం. చలి కాలంలో కొన్నేళ్లుగా పది రోజుల పాటు విపాసన అనే ధ్యాన శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ ఏడాది కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు కేజ్రీవాల్ బుధవారం నాడు ఢిల్లీలోని తన నివాసం నుంచి బయలుదేరారు. గతంలో ఆయన విపాసన కోసం బెంగళూరు, జైపూర్ నగరాలలో జరిగిన విపాసన శిక్షణ కార్యక్రమాలకు హాజరు కాగా ఈ ఏడాది ఆయన ఎక్కడ వెళుతున్నారనేది ఆప్ నేతలు కూడా వెల్లడించలేదు. కేజ్రీవాల్ విపాసన కార్యక్రమానికి వెళ్లిన విషయాన్ని మాత్రమే ఆప్ నేతలు ధృవీకరించారు. అంతకు మించి తమకు ఎలాంటి సమాచారం లేదని వారు తెలిపారు. విపాసన శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగనుందని వారు చెప్పారు.

### ఇడి ఎలా స్పందిస్తుందో?

కాగా ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇడి విచారణకు కేజ్రీవాల్ ఇదివరకు ఒకసారి డుమ్మా కొట్టడం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి ఆదేశించగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాను హాజరు కాలేనని ఆయన తెలపడంతో అందుకు ఇడి అంగీకరించి తదుపరి విచారణకు ఈ నెల 21వ తేదీగా ప్రకటించి ఆ రోజున తప్పకుండా రావాలని కోరింది. అయితే ఈడీ విచారణకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఆయన విపాసన శిక్షణా కార్యక్రమానికి బయలు దేరారు. కాగా ఇదే కేసులో సిబిఐ ఒకసారి కేజ్రీవాల్‌ను విచారించడం విదితమే. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కేజ్రీవాల్‌ను తొమ్మిది గంటల పాటు సిబిఐ విచారించింది. ఇడివిచారణకు ఆయన గురువారంరాకుంటే ఆ విభాగం అధికారులు ఎలాస్పందిస్తారో? చూడాల్సివుంది. మరో వైపు ఇడిపై ఆప్ నేతలు ధ్వజమెత్తారు. తమ నేత కేజ్రీవాల్ అస్తమా వ్యాధితో బాధపడుతున్నందున ప్రతీ ఏడాది చలికాలంలో పదిరోజుల పాటు విపాసన శిక్షణా కార్యక్రమానికివెళుతుంటారని, ఇది ముందుగానే ఖరారైన కార్యక్రమంగా వారు వివరించారు. విపాసనసమయంలోనే అధికారులు విచారణకు పిలవడం కక్షపూరితమైనదిగావారు అభివర్ణించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No.78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023
Tender Notice No: : 78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023
Number of works -13,Value of works Rs. 1310.73 Lakhs
Tender Opening Dt. 20.12.2023, Closing Date 30.12.2023
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 8187897572
Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E- VIII:@ www.apeprocurement.gov.in website.
JTO EE-VIII S.E (Works-IV)

## మార్నింగ్ టీ ఆలస్యమైందని భార్య తల నరికిన భర్త!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** సరైన టైంకు మార్నింగ్ టీ తీసుకు రాలేదని భార్య తల నరికేశాడు భర్త. టీ తయారీ ఆలస్యం అవుతుందని భార్య చెప్పడంతో.. మెడభాగంపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్ చేశాడు. ఢిల్లీసమీపంలో ఉన్న ఘజియా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 50 ఏళ్ల సుందరి అనే మహిళను చంపిన కేసులో ధర్మవీర్‌ను అరెస్టు చేశారు. టీ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ తర్వాత ధర్మవీర్ తనభార్యను చంపేసినట్లు పోలీసులు తెలిపారు. మరో రూమ్‌లో తమ నలుగురు పిల్లలు నిద్రిస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. అరుపులు వినబడడంతో సమీపంలో ఉన్నవారు ఇంటికి వచ్చారు. అప్పటికే సుందరి రక్తపు మడుగులో ఉంది. పోస్టుమార్టమ్ కోసం ఆమె శరీరాన్ని పంపారు. టీ తయారీ విషయంలో గొడవ ప్రారంభం కాగానే వెనుక నుంచి సుందరి మెడపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్‌చేశాడు. అటాక్ జరిగిన క్షణాల్లోనే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ఏసీపీ ప్రకాశ్ రాయ్ తెలిపారు.

# సంస్కృతంలో ఎమ్మెల్యేల ప్రమాణం

## రాజస్థాన్ అసెంబ్లీలో అనూహ్య ఘటన



**జైపూర్, డిసెంబర్ 20:** రాజస్థాన్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మందిది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయాంశంగా మారింది. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాష్ చంద్రమీనా, గర్గ్వి, గోపాల్ శర్మ, ఛగన్ సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు.

రాజస్థాన్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మంది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయంశంగా మారింది. వాటిలో ఒకటి దివానా నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన యూనస్‌ఖాన్. సభలో యూనస్‌ఖాన్ సంస్కృతంలో ప్రమాణం చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అతనితో పాటు అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు సంస్కృతంలో ప్రమాణం చేయడం విశేషం. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాస్ చంద్ర మీనా, గర్గ్వి, గోపాల్ శర్మ, ఛగన్‌సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు. యూనస్‌ఖాన్ మూడోసారి దివానా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దివానా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన రెండో అభ్యర్థి యూనస్ ఖాన్.

అంతకుముందు 1993లో దివానా స్థానం నుంచి స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందారు. దివానా నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచి యూనస్‌ఖాన్ అసెంబ్లీకి చేరుకున్నారు. 2003లో యూనస్‌ఖాన్ ఇక్కడ నుండి మొదటిసారి భారతీయ జనతా పార్టీ టిక్కెట్‌పై గెలిచారు. దివానా స్థానం నుండి గెలిచిన మొదటి ముస్లిం అభ్యర్థి అయ్యాడు. ఆ తర్వాత 2013లో కూడా యూనస్‌ఖాన్ ఇక్కడి నుంచి గెలుపొందారు.

అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో బిజెపి యూనస్ ఖాన్‌ను పార్టీ అభ్యర్థిగా చేసింది. అయితే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థిని మారుస్తూ మరొకరికి అవకాశం కల్పించింది బిజెపి. అయితే బిజెపి రెబెల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన యూనస్‌ఖాన్, స్వతంత్ర ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీ సాధించి, అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇక రాజస్థాన్ 16వ అసెంబ్లీ తొలి సెషన్ నేటి నుంచి అంటే డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 21 వరకు జరగనుంది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సెషన్‌లో డిసెంబర్ 20న ప్రొటెం స్పీకర్ కాళీచరణ్ సరాఫ్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. రెండో రోజు డిసెంబర్ 21న మిగిలిన ఎమ్మెల్యేల ప్రమాన స్వీకారం, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. రాజస్థాన్‌లోని ఈ అసెంబ్లీలో కూడా అనేక కొత్త మార్పులు కనిపించనున్నాయి.

Pharmaceuticals & Medical Devices Bureau of India (PMBI)
(Under Department of Pharmaceuticals, Govt. of India)
E-1, 8th Floor, Videocon Tower, Jhandewalan Extn., New Delhi-110055
Telephone: 011-49431800 | Website: janaushadhi.gov.in

విక్రయాలు మరియు మార్కెటింగ్‌కు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు
ప్రకటన నం.09/2023

భారత ప్రభుత్వ రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వశాఖ, ఔషధ విభాగం యొక్క ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజనను అమలు చేసే ఏజెన్సీగా ఫార్మాస్యూటికల్స్ మరియు మెడికల్ డివైజెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (PMBI) విధులు నిర్వర్తిస్తోంది. ఆ పథకం యొక్క లక్ష్యం అందరికీ నాణ్యమైన జనరిక్ మందులను కొనుటకు వీలైన ధరలకు అందుబాటులో ఉండేటట్టు చేయడం. (PMBI) తన ఆపరేషన్‌లను విస్తరిస్తోంది మరియు సేల్స్ & మార్కెటింగ్ విభాగంలో తక్షణ అవశ్యకత దృష్ట్యా అటువంటి స్థానాలకు ఈ క్రింది విధంగా వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి.

| ఉద్యోగాల పేరు | మొత్తం ఉద్యోగాలు | పోస్టింగ్ యొక్క ప్రదేశాలు | ఇంటర్వ్యూల తేదీ మరియు సమయం | స్థలం (వాక్-ఇన్-ఇంటర్వ్యూల ప్రదేశం/చిరునామా) |
|---|---|---|---|---|
| అసిస్టెంట్ మేనేజర్/ సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ (సేల్స్ & మార్కెటింగ్) | 04 | కర్నాటక ఒడిషా ఆంధ్రప్రదేశ్ కేరళ | 29.12.2023 (శుక్రవారం) (ఉ.11.00 గం. నుండి మ.03.30 గం. వరకు) | M/s. మహావీర్ డ్రగ్స్ ప్లస్, #45, బేస్‌మెంట్, గ్రౌండ్ 1వ, 2వ, 3వ అంతస్తు, బిల్డింగ్ నం.3, నన్‌జాంబా అగ్రహార, 5వ మెయిన్‌రోడ్, ఛామ్‌రాజ్‌పేట, బెంగళూరు రూరల్ కర్నాటక-560018 |
| | | | 05.01.2024 (శుక్రవారం) (ఉ.11.00 గం. నుండి మ.03.30 గం. వరకు) | M/s. మణి ఫార్మాస్యూటికల్స్, ప్లాట్ నం.2B/443, సెక్టార్-8, డా. టోన్సి రోడ్, CDA, కటక్, ఒడిషా-753014 |

అర్హులైన అభ్యర్థులు వాక్-ఇన్-ఇంటర్వ్యూలకు పైన పేర్కొన్న తేదీలలో పేర్కొన్న స్థలాలలో హాజరు కావచ్చును. దరఖాస్తు ఫారం, జీతం వివరాలు మరియు సవివర నియమాలు & నిబంధనలకు మా వెబ్‌సైట్: janaushadhi.gov.in వద్ద దర్శించండి.

CEO, PMBI

# ఆర్టీసీ బస్సు బోల్తా- ఇద్దరు మృతి-ఆందోళనలో ప్రయాణికులు




మండవల్లి డిసెంబర్ 20(ప్రభాతవార్త) ఏలూరు డిపో నుండి కైకలూరు వస్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం మండలంలోని కాకతీయనగర్ లో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోధిలోనికి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఏలూరు డిపో నుండి కైకలూరు వస్తున్న ఆర్టీసీ బస్సు మండవల్లి మండలంలోని కాకతీయ నగర్ వద్ద ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ని తప్పించబోయి మరొక మోటార్ సైకిల్ ని డీ కొట్టి అదుపుతప్పి పల్టి కొట్టిందన్నారు. బస్సులో 65 మంది ప్రయాణికులు ఉండగా బైరవపట్నం గ్రామానికి చెందిన చింతా శ్రీదేవి, ద్విచక్ర వాహనదారుడు ఇరువురు మృతి చెందారు. మిగిలిన క్షతగాత్రులను 108, ఆటోల ద్వారా కైకలూరు ప్రభుత్వ





ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి కైకలూరు రూరల్ సీఐ కృష్ణ కుమార్, మండవల్లి ఎస్సై రామకృష్ణలు హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య కేసులో ఇరువురు అరెస్ట్

అత్తిలి – డిసెంబర్ 20( ప్రభాత వార్త ): భర్త , అత్త మామల వరకట్న హింసతో కిరోసిన్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్య చేసుకున్న పోసిన బేబీ నాగ లక్ష్మి ఆత్మ హత్య కేసులో భర్త , అత్తలను తాడేపల్లిగూడెం డిఎస్పీ అరెస్ట్ చేసినట్లు ఎస్. ఐ. వి. రాంబాబు తెలిపారు. అదనపు కట్నం తేవాలంటూ కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన భర్త పోసిన రాజు (34) అత్త సూర్య కాంతం (55) వేధించటం తో నాగలక్ష్మి పుట్టింటికి వచ్చేసింది. 15 న భర్త ఫోన్ లో కట్నం తెస్తేనే తీసుకెళ్ళతానని అనటం తో 16 న ఆత్మహత్య చేసుకుంది. తల్లి బోణం రత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త రాజు , అత్త సూర్యకాంతం లను అరెస్ట్ చేసి తణుకు కోర్టు లో హాజరు పరిచినట్లు ఎస్ ఐ. రాంబాబు తెలిపారు.

## నిడదవోలులో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన - మున్సిపల్ చైర్మన్ - భూపతి ఆదినారాయణ

నిడదవోలు డిసెంబర్ 20 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో ఇరవై అయిదు లక్షల వరకు వైద్యం నిమిత్తం కొత్త ఫీచర్ తో తయారుచేసిన వైయస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల ను7 వ సచివాలయం చర్చిపేట కు సంబంధించిన కార్డులను గవర్నమెంట్ హాస్పిటల్ నందు లబ్ధిదారులకు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన అనేక వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదని ఆయన అన్నారు. 25 లక్షల వరకు అవసరమైన వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి , యలగాడ బాలరాజు , కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్



సభ్యులు, డి ఎం అండ్ హెచ్ ఓ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ తాతారావు , మెడికల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునే చూసే బాధ్యత పోలీసులదే : ఎస్పి ప్రశాంతి

ప్రభాతవార్త–ఏలూరు : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు హక్కును నిర్భయంగా, నిష్పక్షపాతంగా వినియోగించుకునేలాగా చూసే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం ఏలూరులోని అమీనా పేటలో ఉన్న శ్రీ సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సెక్టర్ పోలీస్ అధికారులతో సమావేశమును నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ ముఖ్యంగా సెక్టార్ పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులను గురించి తెలియ చేస్తూ సెక్టార్ పోలీసు అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆ ప్రదేశాల నైతిక స్వరూపాలను గురించి క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. సెక్టార్ పోలీసు అధికారులు ఎన్నికలు జరిగేందుకు నిర్ణయించిన పోలింగ్ బూతులను పరిశీలన చేసి అక్కడ పోలింగ్ సక్రమంగా నిర్వహించడానికి కావలసిన వసతులు ఉన్నవి, లేనిది అనే విషయాలపై గమనించి ఉన్నత అధికారులకు తెలియచేయాలన్నారు. సెక్టార్ పోలీసు అధికారులు ముందుగా ఆ ప్రాంతాలలో నివసిస్తున్న రౌడీ షీటర్లు వారి జీవన విధానం గురించి పరిశీలన చేసి వారిపై నిఘా ఉంచాలన్నారు. సిబ్బందికి నియమించిన సెక్టార్ ప్రాంతాలలో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశాలను గురించి గానీ లేదా బెదిరింపులుగాని జరిగే సమాచారాన్ని ముందుగానే సేకరించాలని ఆదేశించారు. సెక్టార్ పోలీసు అధికారులకు ఇచ్చిన ఉద్యోగ



నిర్వహణలో అలసత్వం వహించరాదని ఏ విధమైన ప్రలోభాలకు గురి కాకూడదని నిష్పక్షపాతమైనటువంటి ఉద్యోగ నిర్వహణ చేస్తూ ప్రజలకు వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకునేలాగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉద్యోగ నిర్వహణ, విధివిధానాలను సిబ్బందికి గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తామని జిల్లా ఎస్పీ ప్రశాంతి సెక్టార్ పోలీసు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం...


పోలవరం ప్రభాతవార్త..20: పోలవరం మండలం పట్టిసీమ గోదావరి నదిలో బుధవారం ఒక గుర్తు తెలియని మహిళా మృతదేహం తెలింది. పోలవరం ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం పట్టిసీమ లాంచీల నిలుపుదల ప్రాంతంలో సుమారు 55 నుండి 60 సంవత్సరాల వయసు గల మహిళ మృతదేహం లభ్యమైందన్నారు. ఆమె 5 అడుగులు నలుపు రంగు, ఉందన్నారు. ఆరెంజ్ రంగులో పువ్వుల ఆకుపచ్చ చీర కట్టుకుని ఉందని ఎవరికైనా ఈమె తెలిస్తే 9440796664 ఫోను చేయాలని తెలిపారు



## సైన్స్... మనిషిని ముందుకు నడిపించే విజ్ఞానం



ముదునూరి నరసాపురం ప్రభాతవార్త : విద్యార్థులు సైన్స్ పై నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం పట్టణంలోని టైలర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ బుధవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సైన్స్ గురించి తెలుసుకుని అవగాహన పెంచు కోవాలన్నారు. విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుట కొరకు ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని సైన్స్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని మరింత అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు. వారు తయారుచేసిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకర్షించాయి అన్నారు. సైన్స్ ఫెయిర్ ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో నరసాపురం మండలంలో 28,హైస్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారని టైలర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు అయ్యగారు శ్రీదేవి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, వార్డు కౌన్సిలర్ పతివాడ పద్మ, ఎం ఈ ఓ పి. పుష్పరాజ్యం, విద్యా కమిటీ చైర్మన్ లు సి హెచ్ శాంత, పి. షమీన, వివిధ పాఠశాలల




ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి : వైసిపి నేత పెదబాబు

ప్రభాతవార్త–ఏలూరు : జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, ఏలూరు నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్ఎంఆర్. పెదబాబు అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు బీసీలకు రాజ్యాధికారం కావాలంటూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రథయాత్ర బుధవారం ఏలూరు చేరుకుంది. పాత బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలో మెయిన్ బజార్ మీదుగా రథయాత్ర సాగి జూట్ మిల్ సెంటర్లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద జరిగిన సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావు జాతీయ మహిళా అధ్యక్షురాలు వై.నూకానమ్మ, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోల శ్రీలక్ష్మి, ఈడ చైర్మన్



బొద్దాని శ్రీనివాసరావు, కార్పొరేటర్ తుమరాడ స్రవంతి, ఏలూరు నగరంలోని వివిధ బిసి సంక్షేమ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఏలూరు అర్బన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లక్కోజు గోపి,కార్యదర్శి యదలాడ నాని, అబ్బిరెడ్డి రంగ ముత్యాలు తదితరులు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## ఆరోగ్యశ్రీ పేదల ఆరోగ్యానికి భరోసా :కలెక్టర్ ప్రశాంతి


భీమవరం డిసెంబర్ 20 ప్రభాతవార్త : పేదల ఆరోగ్యానికి భరోసాగా ఆరోగ్యశ్రీ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.బుధవారం భీమవరం పట్టణంలోని బలుసుమూడి రామాలయం వీధిలోని ఆరోగ్యశ్రీ కార్డుదారులతో జిల్లా కలెక్టర్ మమేకమై ఆరోగ్యశ్రీ కార్డు ప్రయోజనాలను వారికి క్షుణ్ణంగా వివరించారు. ఇంతకుముందు ఉన్న రూ.5 లక్షల ప్రయోజనాన్ని రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంపుదల చేయడం జరిగిందని ఈ విషయాన్ని కార్డుదారులు గ్రహించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పొందిన ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, దీని ద్వారా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ ఏఏ ప్రాంతాల్లో ఉన్నాయో తదితర సమాచారాన్ని తెలుసుకోవడం సులువు అవుతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలోని ఏఎన్ఎంలు, హెల్త్ సెక్రటరీ,



మహిళా పోలీస్ ఆరోగ్యశ్రీ, దిశా యాప్ లను తప్పనిసరిగా డౌన్లోడ్ చేయించి వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. పేదవాళ్లకు అనారోగ్యం ఏర్పడితే ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని ఎక్కువ మొత్తంగా రూ.25 లక్షలకు పెంచడం చాలా గొప్ప విషయం అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులు డిజిటల్ కార్డులను స్వీకరించి కార్డు ప్రయోజనాలపై అవగాహన కలిగివినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వరరావు, పురపాలక సంఘం కమిషనరు యం శ్యామల, వైద్యాధికారిణి డా.యస్ కృష్ణదుర్గ, ఏయన్ యంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య మిత్రాలు, వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ

కైకలూరు డిసెంబర్ 20 (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శాసన మండల సభ్యులు జయ మంగళ వెంకటరమణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రధమంగా ఆసుపత్రిని తనిఖీ చేసి పి హెచ్ సి తరపున పేద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ మాట్లాడుతూ మారుమూల గ్రామాలైన కొల్లేరు గ్రామాలకు అందిస్తున్నారంటే ముఖ్యమంత్రి జగనన్నకే సాధ్యమన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ భలే వెంకటరమణ సముద్రుడు వున్నారు



## కృత్రిమ గర్భధారణతో మేలైన పశు జాతి జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ శ్రీనివాస్



నరసింహారావుపాలెం(చాట్రాయి), డిసెంబర్ 20, ప్రభాతవార్త : కృత్రిమ గర్భధారణ వల్ల మేలైన పశుసంపద లభించే అవకాశం ఉందని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ కార్యనిర్వాహక అధికారి డాక్టర్ కె శ్రీనివాస్ రావు చెప్పారు. చాట్రాయి మండలం నరసింహారావుపాలెం గ్రామంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పశువులు మేలురకమైన జాతి ఉంటే రైతులకు కూడా మేలు జరుగుతుందని ఆయన వివరించారు. గేదెలు ఆరోగ్యంవంతమైన దూడలను ఉత్పత్తి చేయాలంటే పశుపోషకులు వైద్యాధికారుల సూచనలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 85 లేగ దూడలు ప్రదర్శనకు రాగ మేలు రకమైన మూడు లేగ దూడలను విజేతలుగా తీసుకొని బహుమతి ప్రధానం చేశారు. మిగిలిన దూడలుకు కూడా కన్సిలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. చంద్రశేఖర రావు, పశు వైద్యాధికారి డాక్టర్ శివ నాగేంద్రబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు పుచ్చకాయ వెంకటరెడ్డి, సర్పంచి విస్సంపల్లి ప్రశాంతి పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడి సిబ్బంది వంట వార్పు



చాట్రాయి, డిసెంబర్ 20, ప్రభాతవార్త : అంగనవాడి కార్యకర్తలు హెల్పర్లు గత తొమ్మిది రోజుల నుండి సమ్మె చేస్తుండగా బుధవారం వినూత్న రీతిలో మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎనిమిదవ రోజున భిక్షాటన చేసి నిరసన తెలుపగా తొమ్మిదో రోజున వంట వార్పు నిర్వహించారు. అంగనవాడి కార్యకర్తలు హెల్పర్లు చేస్తున్న సమ్మెకు పలు సంఘాలు మద్దతు ప్రకటించడంతో సమ్మె విజయవంతం అవుతోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ సొమ్ము చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం అమానుషమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వేతనం అనేది చట్టంలోనే రూపొందించి ఉందని దానిని అమలు చేయమని సమ్మె చేస్తుంటే తాళాలు పగలగొట్టి అంగనవాడి సెంటర్లను స్వాధీనం చేసుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పిల్లలకు సేవలందిస్తున్న తమపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సబబు కాదని వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం అదనపు పనులు కూడా చేయించు కోవటంతో పని ఒత్తిడికి గురి అవుతున్నామని ప్రభుత్వం జాలి చూపాలని తక్షణమే తమ సమస్యలు పరిష్కరించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని చిత్తశుద్ధి చాటాలని వారు వేడుకుంటున్నారు.

## ముగింపు సభకు తరలి వెళ్లిన చింతల వెంకటరమణ




ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 20: యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ 3000 కు పైగా కిలోమీటర్లు నడిచి ప్రజా సమస్యలు బడుగు బలహీన వర్గాల సమస్యలపై కృషి చేసిన ది, యువ గళం అని, ఏలూరు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ అన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేదని, చివరకు దేశం మొత్తం ఎదురుచూస్తున్న రాజధానిని గాలికి వదిలేసిందని అన్నారు .లోకేష్ పాదయాత్రతో ప్రజలు వైసిపిని గద్దె దింపాలని కోరుకుంటున్నారన్నారు. వచ్చేది తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఇదే తథ్యం, అని యువగలం ముగింపు సభ విజయనగరం జిల్లా పోలపల్లి గ్రామం కి బయలుదేరి వెళ్లారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చినహామీలనువెంటనే అమలు చేయాలని నిరసన

చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 20: చింతలపూడి మండల సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మె కార్యక్రమము చింతలపూడి మండల విద్యాధికారి కార్యాలయం ఎదురుగా జరిగింది. 2019 పాదయాత్ర లో ఇప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తాను అని హామీ ఇచ్చి యున్నారు. ఆ హామీ లను విస్మరించిన ఈ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఎస్ ఎస్ ఏ ఉద్యోగస్తులు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమము లో సమగ్ర శిక్షా



ఉద్యోగులు డేటా ఎంట్రీ ఆపరేటర్, మండల అకౌంటెంట్, మెసెంజర్, సిఆర్పి లు, పి టి ఐ లు పాల్గొన్నారు.

## ధర్మాజీ గూడెం ప్రతిభా కాలేజ్ మరియు లే హెూలీ ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ పై అవగాహన

లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్20... మండలంలోని ధర్మాజీ గూడెం, లింగపాలెం గ్రామలలో ప్రతిభ కాలేజ్ , హెూలీ ట్రినిటీ స్కూల్ వారి మరియు ధర్మాజీ గూడెం పోలీస్ వారి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కలిగి ఉండాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఈ సందర్భంగా చింతలపూడి సిఐ నాగమల్లేశ్వరరావు, దర్మాజిగుడెం ఎస్సై చెన్నారావు తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్, కాలేజ్ కరస్పాండెంట్ సుజాత కుమారి. ప్రిన్సిపాల్స్, విద్యార్దిని విద్యార్థులు పాల్గొన్నారు



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనకు వికసిత్ భారత్



నిడమర్రు, డిసెంబరు 20, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడం, పథకాలు అర్హులకు అందేలా తెలియజేయడానికి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. నిడమర్రు మండలం ఆరుగొలను గ్రామంలో సర్పంచ్ పాలా వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామంజనేయ చౌదరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు పలు పథకాలకు కొత్తగా అర్హుల వివరాలను నమోదు చేయడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశ్యమన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.విజయకుమారి, బీజేపీ ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, ఎమ్పీటీసీ నిమ్మల దొరబాబు, బీజేపీ జిల్లా మహిళా మోర్చా అడపా శోభారాణి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజు కొనసాగిన అంగన్‌వాడీల దీక్ష

నిడమర్రు, డిసెంబరు 20, ప్రభాతవార్త : నిడమర్రులో అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె బుధవారం తొమ్మిదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారికి సమ్మెకు టీడీపీ నాయకులు పోసింశెట్టి రామ్మూర్తి మద్దతు తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరి మానుకోవాలని, న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం వంటా – వార్పు కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయు జిల్లా నాయకులు నారపల్లి రమణారావు, ఎన్.పార్వతి, కే.జయమ్మ, ఆర్.రామలక్ష్మి, కే.సుభాషిణి, కుమారి, నాగమణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యువగళం పాదయాత్ర తో అధికారం లోకి వచ్చేది తెలుగుదేశ ప్రభుత్వ మే మేఘలాదేవి

ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 20 : యువ గళం పాదయాత్ర తో ఆంధ్ర రాష్ట్రం లో ఉన్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని తెచ్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. ఈ సందర్భంగా మేఘలాదేవి మాట్లాడుతూ యువ నేత జాతీయ కార్యదర్శి లోకేష్ చేస్తున్న పాదయాత్ర 226 రోజులు 97 నియోజకవర్గాలు 2100 పైన గ్రామాలలో సాగిన పాదయాత్ర ప్రజలలో మార్పు తెలుగుదేశంపై నమ్మకం భరోసా కల్పించాయని చెప్పారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని 2024 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తా రణి చెప్పారు . అదేవిధంగా రాష్ట్రంలో పిల్లలు వృద్ధులు మహిళల పట్ల అత్యాచారాలు ,అసాంఘిక కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రభుత్వం అసాంఘిక శక్తు లు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో విఫలమైంది అని అన్నారు . పేద మరియు మధ్యతరగతి వారు పడుతున్న ఇబ్బంది తెలుసుకొని తెలుగుదేశం ప్రభుత్వం2024 మేనిఫెస్టోలో మహిళలకు



నిరుద్యోగ యువతకు రైతులకు అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరేలాగా ఉంది అని చెప్పారు. పేద మధ్యతరగతి వారి కి విద్యుత్ భారం ,నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం అసమర్థత పూర్తిగా కనిపిస్తుందని దేవి పేర్కొన్నారు. యువ గళం పాదయాత్ర ముగింపు సభ విజయనగరం జిల్లా పోలి పల్లి గ్రామంలో జరుగుతుందని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ముదినేపల్లి మండలంలో జగనన్నకు చెబుదాం

ముదినేపల్లి .డిశంబరు 20 (ప్రభాతవార్త). ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జేకేసి గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా ముదినేపల్లి మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 22 వ తేదీ శుక్రవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ముదినేపల్లి లో వి కన్వెన్షన్ కల్యాణ మండపం, గుడ్లవల్లేరు రోడ్డు, ముదినేపల్లి నందు మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమము నిర్వహించబడుతుందని ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో అందరు జిల్లాఅధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.



## రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే గెలుపు.


ముదినేపల్లి డిసెంబర్ 20( ప్రభాతవార్త). నియోజకవర్గం లోని ,కలిదిండి మండలం ,వెంకటాపురం గ్రామంలో జగనన్న శారద చారిటబుల్ ట్రస్టు ద్వారా చీరలు పంపిణీలో భాగంగా ఈరోజు కలిదిండి మండలంలో వెంకటాపురం గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరువీధుల శారద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యురాలు ,సీనియర్ నాయకురాలు తిరువీధుల శారద చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల మత పార్టీలకు అతీతంగా పేద మరియు వృద్ధ మహిళలకు సుమారుగా 250 చీరలను పంచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గుడిపాటి శివరామకృష్ణ ,, గుడిపాటి మురళీకృష్ణ , ఆళ్ల సాయిబాబు, గంట వెంకయ్య, నందూరి పాము ,నాగబాబు తదితర పెద్దలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జగనన్న శారద ఫౌండేషన్ చేసే మంచి కార్యక్రమాలు జగనన్న



ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు మరొకసారి గుర్తు చేస్తూసీఎం జగన్మోహన్ రెడ్డి గారిని సీఎంని చేయాలని కోరుకుంటూ ఆమె అందరికీ సందేశాన్ని ఇచ్చుకున్నారు.

## అలరించిన కూచిపూడి జానపద నృత్యం

అత్తిలి – డిసెంబర్ 20( ప్రభాత వార్త ): అత్తిలి లో షష్టి తిరునాళ్ళు సందర్భంగా కూచిపూడి జానపద నృత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖండవల్లి శ్రీ నృత్య ప్రియా డాన్స్ అకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. రాత్రి తాడేపల్లిగూడెం వారిచే ఢీ షో – డాన్స్ హంగామా కార్యక్రమాన్ని నిర్వహించారు.



వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.
పశ్చిమ గోదావరి జిల్లా...
భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577

## సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పాలన



నిడమర్రు, డిసెంబరు 20, ప్రభాతవార్త : సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పాలన సాగుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. బుధవారం ఉంగుటూరు మడలంలో సుమారు రూ. 2.70కోట్లతో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు, మల్టీ పర్పస్ హాల్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఏం కోరుకుంటారో తన సుదీర్ఘ పాదయాత్ర ద్వారా తెలుసుకుని రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలలో భాగంగా పుట్టినవే గ్రామసచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పరిపాలన అనేది మరింత మందికి చేరువవ్వాలనే ఉద్దేశ్యంతోనే సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామాల్లోని ప్రజలు ఏ అవసరం ఉన్నా మండల కేంద్రాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండా సుమారు 500లకు పైగా సేవలు ప్రజలకు అందే విధంగా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండల కేంద్రం పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడలి లో నేడు అనగా గురువారం సాయంత్రం గంటలకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినోత్సవం సందర్భంగా వేడుకలు మరియు కేక్ కటింగ్ నిర్వహిస్తున్నట్లు గ్రామ వైసీపీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన తెలిపారు కావున వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తప్పక హాజరు కాగలరని సుధీర్ రెడ్డి కోరారు.

## అంగన్వాడీల వంటావార్పు....



ఉండి. డిసెంబర్20. ప్రభాతవార్త.:తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. అంగన్వాడి సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డట్లు వ్యవహరిస్తుందని అంగన్వాడీలు విమర్శించారు. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఒక్కొక్క రోజు ఒక్కో రీతిన అంగన్వాడీలు వినూత్న రీతిలో తమ నిరసనను వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పు చేసుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదించారు. ఈ కార్యక్రమంలో ఎం చైతన్య, సిహెచ్. కుసుమ, ఎం. ఝాన్సీ, స్వర్ణకుమారి, హేమ, వాణి, దుర్గా, నాగమణి, లక్ష్మి, మేరీ, చిట్టి మరియ, ధనలక్ష్మి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కాలువలోనికి దూసుకుపోయిన ట్రాక్టర్



ఉండి. డిసెంబర్20. ప్రభాతవార్త. :ట్రాక్టర్, ట్రక్కు, అదుపుతప్పి బొండాడ కాలవలోని కి దూసుకుపోయిన సంఘటన బుధవారం రాష్ట్రీయ రహదారిపై చోటుచేసుకుంది. ఉండి నుండి కోలమూరు వైపు వెళున్నా ట్రాక్టరు, ట్రక్కు, డ్రైవర్ కు బ్రేకులు పడక, డ్రైవర్ కు బ్రేకులు అంది అందక పోవటంతో ట్రాక్టర్ కాలువ లోనికి దూసుకుపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్ ట్రాక్టర్ మీద నుండి దూకేయడంతో ఎటువంటి గాయాలు గాని ప్రాణనష్టంగా నీ జరగలేదు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అటువైపుగా వెళుతున్న వాహనదారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన సంఘటన చూసి కొందరు అవ్వక్కయ్యారు.



యువ గళం ముగింపు విజయోత్సవ సభలో పాల్గొన్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఫాలోవర్స్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రభాతవార్త నరసాపురం



అత్తిలి లో అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలంటూ తాసిల్దార్ కార్యాలయం వద్ద బిక్షాటన చేసారు. తాసిల్దార్ కు వినతి పత్రం - అత్తిలి -ప్రభాత వార్త .

## మంచినీటికై చల్లావారిగూడెం నిర్వాసిత కాలనీ వాసుల ఇక్కట్లు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ పరిధి చల్లావారిగూడెం ఆర్ అండ్ ఆర్ నిర్వాసిత కాలనీ వాసులు మంచినీటి కోసం ఇక్కట్లు పడుతునన్నారు. కాలనీలో పైపు లైన్ లేకపోవడంతో గతంలో ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేసే వారని, వారం రోజుల నుంచి ట్యాంకర్ ఆపేశారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దిక్కు తోచని స్థితిలో ఖాళీ బిందెలు, బకెట్లతో పిల్లాపాపలతో రోడ్డెక్కాల్సిన పరిస్థితి



వచ్చిందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.



## సీఎం ను కలిసిన సాయిబాలపద్మ

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఏలూరు పార్లమెంటరీ అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెంలోని సమస్యలపై ఆమె విన్నవించారు.

## రాజకీయాల్లోకి ఆర్టీవో విజయరాజు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రవాణా శాఖ అధికారిగా ఉన్న విజయరాజు రాజకీయాల్లోకి అడుగు పెట్టనున్నట్లు సమాచారం. అయితే, అధికార వైసీపీ పార్టీ చింతలపూడి లేదా కొవూవట్రు నియోజకర్గాల నుంచి ఈయన రాబోయే ఎన్నికల బరిలో నిలుస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. వైసీపీ అధిష్ఠానం విజయరాజుకు పోటీకి అనుమతినిస్తుందా ? లేదా ? అనేది వేచి చూడవలసి ఉంది.



## కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా బుధవారం జంగారెడ్డిగూడెంలో రెండవ రోజు బార్ అసోసియేషన్ న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షల్లో న్యాయవాదులు ఎన్‌వీబీఎల్.ఆచారి, కంకిపాటి రాంబాబు, ఎం.గంగరాజు, వామిశెట్టి హిమబిందు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారికి పట్టణ బీజేపీ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, అర్జుల మురళీ, అంగన్‌వాడీ సభ్యులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి, మానికల సూరిబాబు, పీఎస్‌ఆర్‌కే.లక్ష్మణరావు, మాండ్రు మోహనరావు, పీవీ.కృష్ణారెడ్డి, టీఎస్ఎన్.మూర్తి, ముళ్ళపూడి శ్రీనివాసరావు, శేఖర్, మాదేపల్లి క్రాంతికుమార్, ఏసుబాబు, శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీతో ప్రజల ఆరోగ్యానికి భరోసా...!

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఆరోగ్య భరోసా లభించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధి ఎనిమిదవ సచివాలయం పరిధిలో మెగా ఆరోగ్యశ్రీ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు తమిళనాడు, హైదరాబాద్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లోనూ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులపై వైద్యం పొందవచ్చున్నారు. ప్రజలకు ఉచిత వైద్యమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్యశ్రీ పరిధి రూ. 5లక్షల నుంచి 25లక్షలకు పెంచడం జరిగిందన్నారు. వైద్య సదుపాయాన్ని పెంచిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురికి కొత్త ఆరోగ్యశ్రీ



కార్డులను అంజదేశారు. మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్, వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, బత్తిన చిన్న, పి.గిరిబాబు, వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపు ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : విద్యుత్ పొదుపు ఆవశ్యకతను అందరూ తెలుసుకుని పొదుపులో భాగం కావాలని విద్యుత్ ఈఈ పి.రాధాకృష్ణ అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెం డీఈఈ యు.సుబ్బారావు, కామవరపుకోట డీఈఈ కే.శ్రీనివాస్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అంగన్‌వాడీలలో ఉన్న పిల్లలకు ఏదైనా ప్రమాదాలు జరిగితే దానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కేవీ.రమణ హెచ్చరించారు. బుధవారం జంగారెడ్డిగూడెం డివిజన్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సమావేశం తీయల గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, తదితర డిమాండ్లతో సమ్మె చేస్తుంటే ఆ సమ్మెను విచ్ఛిన్నం కోసం రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులు రెవెన్యూ ఉద్యోగులతో అంగన్‌వాడీ స్కూల్స్ తాళాలు బద్దలకొట్టించి విధులు నిర్వహించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రటరీ బాలిన ధర్మరాజు, ఉపాధ్యక్షుడు యెరుబండి వీర్రాజు, సహాయ కార్యదర్శి తీపర్తి కృష్ణ, కోశాధికారి కోట శివకృష్ణ, పుచ్చల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుపై అవగాహనతో మెలగాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఇంధన పొదుపుపై అవగాహనతో విద్యార్థులు మెలగాలని ఐటీడీఏ పీవో సూర్యతేజ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుధవారం కేఆర్.పురం ఐటీడీఏ పరిధి వేలేరుపాడు, కుకునూరు మండలాల్లో రాత పరీక్షలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో సూర్యతేజ మాట్లాడారు. కుకునూరు, వేలేరుపాడు గిరిజన పాఠశాలల నుంచి విద్యార్థులు, ఈఈ పి.రాధాకృష్ణ, డీఈఈ



కే.శ్రీనివాస్, కన్‌స్ట్రక్షన్ ఏడీఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలు

నిడదవోలు డిసెంబర్ 20 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గఇంచార్జ్ పెద్దిరెడ్డి సుబ్బారావు నాయకత్వంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉన్నటువంటి పాస్టర్లు పార్టీ కార్యాలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అన్ని మతాలు సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కులాలకు మతాలకు అతీతంగా బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈ దేశానికి రక్షణ, ప్రజలకు భద్రత ఒక కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమని, మత విద్వేషాలు లేని ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ



అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు స్థానాపతి ఉషారాణి, సరిపల్లి రమణ, పుచ్చకాయల వరప్రసాద్, పెరవలి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుద్ధన లక్ష్మణరావు, పిచ్చేటి కోటేశ్వరరావు, పులుగు అప్పారావు, ఎస్ కే జిలాని, ఎస్.కె జహ,పడాల అచ్యుత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయత్ రాజ్ జిల్లా విభాగం కార్యదర్శి గా గంటా

అత్తిలి – డిసెంబర్ 20( ప్రభాత వార్త ):వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం జిల్లా కార్యదర్శిగా గంట నాగరాజు నియమించబడ్డారు. నాగరాజు ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు , వైసీపీ సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ బుడితి సుజన్ కుమార్ తదితరులు అభినందించారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. బుధవారం మండలం బర్రింకలపాడు గురుకుల పాఠశాల లో జరుగుతున్న అండర్-17 ఈస్ట్ అండ్ వెస్ట్ జోన్-02 క్రీడోత్సవాలను పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు బుధవారం ప్రారంభించారు. క్రీడాకారులు, పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు గౌరవ వందనంతో ఘన స్వాగతం పలికారు. క్రీడా ఉత్సవాల జండాను ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గురుకులాల్లో జరుగుతున్న అండర్-17 క్రీడా పోటీలకు విచ్చేసిన క్రీడాకారులందరూ తమ ప్రతిభను కనబరిచి క్రీడలలో ముందుకు సాగాలని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సుచించారు. స్నేహ భావంతో క్రీడలు జరగాలని ఆయన అన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, కోకో, టెన్నికాయిట్, షటిల్, చెస్, మొదలైన క్రీడలకు సంబంధించి సుమారు 450 మంది క్రీడాకారులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో క్రీడాకారులందరూ స్పోర్ట్స్ కోట ద్వారా అనేక ఉద్యోగాలు కూడా సంపాదించి మంచి స్థానాల్లో నిలబడాలని ఆయన తెలిపారు. అలాగే ఈ క్రీడా పోటీలు మూడు రోజులపాటు నిర్వహిస్తామని ప్రిన్సిపల్ బి పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్స పోచమ్మ, జడ్పిటిసి మల్లం.వసంతరావు, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ సున్నం సురేష్, సొసైటీ అధ్యక్షులు బోద శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి చంద్రశేఖర్ ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.గెలిచిన



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నరసాపురం మున్సిపల్ చైర్మన్ శ్రీ వెంకటరమణ నాగిని భూసారం జయప్రకాష్ కేసరి గంగరాజు తదితరులు వాలీబాల్ షటిల్ బ్యాడ్మింట న్ పంపిణీ చేశారు. ప్రభాతవార్త నరసాపురం

# భూ హక్కు చట్టం ప్రజా వ్యతిరేక చట్టం

## ఉద్యమాన్ని ఉధృతం చేసిన న్యాయవాదులు




నరసాపురం, డిశెంబర్ 20: ప్రభాత వార్త :రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం (యాక్ట్ 27/2023) పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనదని నరసాపురం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు స్పష్టం చేశారు.... ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నరసాపురం బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు బుధవారం కూడా కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం ఈ చట్టం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ పట్టణంలో ""'ప్రజా చైతన్య యాత్ర""'నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి రఘురామారావు, పోలిశెట్టి నారాయణ స్వామి(బాబ్జీ), జె.సైమన్ విజయ కుమార్, చల్లా దానయ్య నాయుడు, వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా భూమి హక్కుల యాజమాన్యం లో సమూల మార్పులు చేస్తూ రెవిన్యూ అధికారికి(ల్యాండ్ టైటిలింగ్ అథారిటీ) భూమిపై హక్కులు నిర్ధారించే అధికారం సంక్రమింప చేసిందన్నారు.. ఇది ప్రజల రాజ్యాంగ బద్ధమైన,చట్టబద్ధమైన భూమి హక్కులకు తీవ్ర విఘాతం కలుగజేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేసారు.ఇప్పటికే భూ యజమాని హక్కులను పరిరక్షించడానికి ఆస్తి బదలాయింపు చట్టం, రిజిస్ట్రేషన్ చట్టం, ఇండియన్ స్టాంప్ చట్టం, లిమిటేషన్ చట్టం, ఆంధ్రప్రదేశ్ భూ కేటాయింపు చట్టం, పట్టాదారు పాస్ బుక్ చట్టం, సర్వే మరియు హద్దుల చట్టం వంటి చట్టాల ద్వారా ప్రజలు తమ ఆస్తులను కాపాడుకుంటున్నారని అన్నారు. వీటిపై ఏమైనా వివాదాలు ఏర్పడితే సివిల్ కోర్టుల్లో పరిష్కరించుకుంటున్నారని తెలిపారు. వీటిపై అప్పీళ్ళను సివిల్ కోర్టుల్లో పరిష్కరించుకోవచ్చని వారు వివరించారు. అయితే వీటిని అన్నిటినీ కాదని కొత్త చట్టంలో పూర్తి అధికారాలను రెవిన్యూ అధికారులకు సంక్రమింప చేయడం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులకు,భారత రాజ్యాంగం మరియు వివిధ కేంద్ర చట్టాలలో ఉన్న నిబంధనలకు విరుద్ధమని వారు స్పష్టంచేశారు. ఈ చట్టం వల్ల రాజకీయ ప్రలోభాలు పెరిగి సామాన్య ప్రజల స్థిరాస్తులకు సంబంధించిన హక్కులు దెబ్బతింటాయన్నారు. అందువల్ల ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు.. ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సాగుతున్న ఉద్యమాలలో ప్రజలందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేసారు.. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చేగొండి బాలాజీ, దేవ రంజిత్ కుమార్, అందే మణి,ఆర్.జి.కుమార్, కడలి వెంకట సత్యనారాయణ, ఎం.ఎస్.వి.వి.రమణ, దొంగ నరసింహరాజు, నెక్కంటి క్రాంతి కుమార్, కోటిపల్లి శ్రీనివాస మూర్తి, సోడదాసి శ్రీధర్, రంపా పుల్లాజీ, కురెళ్ళ సోమశేఖర్, దొంగ సుభాష్ బాబు, పులపర్తి హర్షవర్ధన్, చెన్నూరి వెంకటేశ్వరరావు, గోడి సత్యనారాయణ, కొప్పినీడి చిట్టి పద్మజ, ఓసూరి జ్యోతి మాంగళ్య, చల్లా జ్యోతి, కొప్పర్తి శిరీష, కంభాల స్వర్ణ, కె.ఛాముండేశ్వరి, అడబాల సుజాత, కొమ్ముల నారాయణ మూర్తి, మల్లిపూడి మోహన్, కొప్పర్తి వెంకట్, పిట్టా సుందర బాబు, కటికల ఏసుబాబు, మల్లాడి నాగరాజు, జి.ప్రవీణ్, గోరింకల వినోద్,బసవా నమఃశివాయ, నక్కా కుమార్ రత్నం, నక్కా ఆనందబాబు,కొల్లాటి ఆదినారాయణ, పోలిశెట్టి వెంకన్న నాయుడు మరియు న్యాయవాద గుమస్తాల సంఘం నాయకులు చిందాడి నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు..

# వంట వార్పుతో అనగానవాడిల నిరసన



భీమవరం డిసెంబర్ 20 ప్రభాతవార్త :అంగనవాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విన్నుత్తంగా వంట వార్పు కార్యక్రమం చేస్తూ నిరసన తెలిపారు భీమవరం బుధవారం ఉదయం 10 గంటలకు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో తొమ్మిదో రోజు సమ్మె వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తూ అంగన్వాడి సమస్య పరిష్కరించాలని నిరసన తెలపడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీలు బాలింతలకు గర్భిణీలకు పిల్లలకు పేద ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా చిన్న చూపు చూస్తుందన్నారు వారికిచ్చే జీతము 11 వేల ఐదు వందలు ఇస్తున్నారు ఆ జీతములో అంగన్వాడి అద్దెలు కట్టుకోవటం పిల్లలకు సరుకులు కొని వండి పెడుతున్నారు టి ఏ డి ఏ లు కూడా ఇవ్వటం లేదు రెండు నెలలుగా జీతాలు జీతాలు ఇవ్వడం లేదు వారికి ఇచ్చే జీతాల్లోనే పిల్లలకు వండి పెడుతున్నారు అంగన్వాడి పిల్లలను వాళ్ల పిల్లలుగా భావించి చూస్తున్నారు అంగన్వాడి సేవలు గుర్తించి వేతనాలు పెంచవలసింది పోయి రాష్ట్ర ప్రభుత్వం పెడసివిన పెడుతుంది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పెరుగుతున్న ధరలు అనుగుణంగా వేతనాలు పెంచి వారి సమస్యలు పరిష్కరించి సమ్మెను విరవింప చేయాలన్నారు లేనియెడల మరింత ఉధృతంగా ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమం కి సంఘీభావంగా సిఐటియు జిల్లా నాయకులు అరుణ్ గారు మున్సిపల్ వర్కర్స్ ప్రెసిడెంట్ రాజు మహాలక్ష్మి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి వాసుదేవరావు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి డి కళ్యాణి మాట్లాడారు ఈ కార్యక్రమంలో జి విజయలక్ష్మి దుర్గ సావిత్రి షేక్ హసీనా బేగం మేరీ గ్రేస్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## యువగళానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



పెనుమంట్ర, డిసెంబర్-20, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నెగ్గిపూడి నుండి విశాఖపట్నం యువగళము మీటింగుకు తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. యువగళానికి తరలి వెళ్ళిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక కళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తోలేటి. రాంబాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ టీచర్ విభాగం అధ్యక్షులు పాలా ప్రసాద్, ఆచంట నియోజకవర్గం బిసి జేఏసీ కన్వీనర్ కడలి సుబ్రహ్మణ్యం, బీసీ నాయకులు కడలి వేంకటేశ్వరరావు(ఓఎన్జిసి), రిటైరెడ్ టీచర్ బీసి నాయకులు కడలి లక్ష్మీనారాయణ తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అందరికీ ఆపద్బాంధవుడు వెంకటపతి రాజు



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 20 :ఆపదలో ఉన్నాను అంటే సహాయం చేయడంలో ముందు ఉండే వ్యక్తి గుర్తొచ్చే వ్యక్తి వెంకట పతి రాజు కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామంలో నివసిస్తున్నటువంటి తప్పట్ల శ్రీను (పాత్రికేయుడు) గత సంవత్సరం లో వృత్తిరీత్యా ప్రయాణమై వెళ్తూ ఉండగా ప్రమాదానికి గురై నిస్సహాయ స్థితిలో ఉన్న శ్రీను నూ ప్రయాణికుల ద్వారా , రాజమండ్రి సన్ రైజె హాస్పిటల్ చేరి చికిత్స చేయగా మేజర్ ఆపరేషన్ నిమిత్తం బాధితుడు కి బయ్యనగూడెం గ్రామానికి చెందిన ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో అపర బహిరథుడు అయినటువంటి నాటకశాల వెంకటపతి రాజు గతం లో సచివాలయ విధులను నిర్వర్తించి ఇంటికి తిరిగి వెళుతున్న ఒక మహిళకు ఉదార స్వభావం కలిగిన ఆపద్బాంధవుడు అని పిలుచుకొనే వెంకటరాజు రెండు లక్షల 50 వేలు రూపాయల నగదును చికిత్స నిమిత్తం అందజేశారు బుధవారం తప్పట్ల శ్రీనుకి చికిత్స నిమిత్తం 1,50,000 రూపాయల నగదును బాధితుడి గృహంలో చేతులకు అందజేశారు రాజు మాట్లాడుతూ శ్రీను త్వరగా అనారోగ్యం నుంచి కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. చికిత్స కు అవసరమైన నగదును అందించడంలో నాకు చాలా సంతోషంగా ఉన్నానని చెప్పే శ్రీనుకు మనోధర్యాన్ని కుటుంబ సభ్యులకు అన్ని విధాల తన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. బాధితుడు శ్రీను కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో నివసిస్తున్న మాకు ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం 1,50,000 నగదును మాకు వెంకట పతి రాజు అందజేయడం ఎన్నో జన్మల మేము చేసుకున్న పుణ్యమని బ్రతికినంత కాలం మా కుటుంబ సభ్యులు అందరం ఆయనకి రుణపడి ఉంటామని బాధితుడు తెలిపారు ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం ప్రెస్ క్లబ్ సభ్యులు పూ లపల్లి కృష్ణబాబు ,చిటికెన రమేష్, సాయిబాబా ,నివాస్, దుర్గ బాబు ,అలీమ్ ,హరి, కిషోర్ పాల్గొన్నారు.

# నాటికలు మానవ జీవితాలకు దర్పణాలు



వీరవాసరం, ప్రభాతవార్త, డిసెంబర్ 20: నాటికలు మానవ జీవితాలకు దర్పణాలని పీపుల్ స్టార్ ఆర్ నారాయణమూర్తి అన్నారు. మండలంలోని తోలేరు గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 19వ జాతీయస్థాయి నాటిక పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ నాటికలు ప్రదర్శించడం ద్వారా సమాజాన్ని జాగృతం చేయవచ్చునని, నాటికలలో తక్కువ సమయంలోనే అన్ని విషయాలను కళ్ళ కట్టినట్లుగా చూపించడం జరుగుతుందన్నారు. ప్రఖ్యాత రంగస్థల నటులు గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాష ప్రస్తుత తరంలో తగ్గిపోతుందని నేటి యువతరానికి తెలుగు భాష పైన మక్కువ కలిగేలా చేయాల్సిన భాధ్యత మన అందరి పైనా ఉ ందన్నారు. ముందుగా ఆర్ నారాయణమూర్తి గుమ్మడి గోపాలకృష్ణలను కళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, కళాపరిష అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ మూర్తి, గూడూరి ఉమాబాల, బొక్కా సత్యనారాయణ, బుద్ధాల వెంకటరామారావు, రాయప్రోలు భగవాన్, ఆదిత్య కృష్ణంరాజు , దాయన సురేష్ చంద్రాజీ, మానాపురం సత్యనారాయణ, వంగా నరసింహారావు, గుండా రామకృష్ణ, కొప్పినీడి గోపాలకృష్ణ తాళాబత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీగా.... పాడుం శ్యాం కుమార్



పోలవరం ప్రభాతవార్త 20: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకుని ఉన్న నాకు పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఏలూరు జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీగా పదవి ఇవ్వడం గర్వకారణమని ఏలూరు జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ పాడుం శ్యాం కుమార్ అన్నారు. బుధవారం బుట్టాయిగూడెం మండలం దుద్దుకూరు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమవంతుగా యూత్ తో సమానంగా నడుచుకుంటూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ బాలరాజుకు ఇచ్చారు

# మట్టిలో మాణిక్యలను వెలికితీయడానికే ఆడుదాం ఆంధ్ర.

## సి. ఎం. సూచనలపై కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 20 ప్రభాతవార్త :ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికే సచివాలయాల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించాలన్నారు. విజేతలకు బహుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల స్థాయిలో క్రీడా బృందాలను అధికారులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. క్రీడా మైదానాలు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడా పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, డిఎల్ డిఓ ఏవి అప్పారావు, చీఫ్ కోచ్ యం.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## తణుకు చట్టం 27 రద్దు కోరుతూ న్యాయవాదుల నిరసన .



అత్తిలి - డిసెంబర్ 20( ప్రభాత వార్త ):చీకటి చట్టం 27 రద్దు చేయాలని తణుకు న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్ మాట్లాడుతూ 27 చట్టం పై రాష్ట్రంలోని న్యాయ వాదులతో ప్రభుత్వం చర్చించి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .ఆల్ ఇండియా ఇండియా లాయర్స్ జిల్లా కార్యదర్శి కామన మును స్వామి మాట్లాడుతూ భూ యజమానులకు నష్టం కలిగి చట్టాన్ని నిలుపుదల చేయాలని అన్నారు. తణుకు బారు అసోసియేషన్ కార్యదర్శి కె వి వి సత్యనారాయణమూర్తి ,కౌరు వెంకటేశ్వర్లు ,అనుకూల రమేష్, కుశమే యాకోబు రాజు ,బి. రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వారిచే ఐక్య క్రిస్మస్ వేడుకలు




అత్తిలి - డిసెంబర్ 20( ప్రభాత వార్త ):తణుకు డిపో గ్యారేజ్ ఆవరణలో ఐక్య క్రిస్మస్ ఆరాధన ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ట్రెజరరి ఎస్ టి ఒ జ్యోతి రాణి,వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ మంగిన సూర్య, పాస్టర్ నాతానియేలు, పాస్టర్ యోహాను, సామజికవేత్త సిర్రా గోపాలం, ఎస్ టి ఐ పున్నయ్య,సెక్యూరిటీ కానిస్టేబుల్ దుర్గ, బి ఈ డబ్ల్యూ ఏ స్టేట్ సెక్రటరీ సిర్రా శాంసన్, యూనియన్ నాయకులు టి వి ఎస్ మూర్తి, టి వి ఎస్వాసు, బి సుబ్బారావు, ఓ ఐ ఎల్ డి సి ఆలీ, ఏ డి సి బి వి ఎస్ నారాయణ, ఏ డి సి జి ఆర్ మోహన్, డ్రైవర్ ఎం జి రాజు, కార్గో డీఎంఈ షేక్ లాల్ పాల్గొన్నారు.

## ఎల్ ఐ సి ఏజెంట్స్ సంఘ సమావేశం

అత్తిలి - డిసెంబర్ 20( ప్రభాత వార్త ):ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని 21వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా తణుకు ఎల్ఐసి ఆఫీస్ వద్ద ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏజెంట్లకు గేట్ సమావేశం ఏర్పాటు చేసి యూనియన్ పరంగా సాధించిన విజయాలను రాబోయే మార్పులు వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు. ఎల్ఐసి జోనల్ జనరల్ సెక్రెటరీ పి.ఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఎల్ఐసి ఏఓఐ ఈ 20 సంవత్సరాలలో ఏజెంట్స్ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను పరిష్కరించడమేకాకా, ఎన్నో హక్కులను సాధించిన, మరెన్నో హక్కులకై నిరంతరం పోరాటం సాగిస్తున్న ఏకైక యూనియన్ ఎల్ఐసి ఏవోఐ అని అన్నారు. అనంతరం ఏజెంట్లు ప్లేకార్డ్స్, డిమాండ్స్ తో బ్రాంచ్ గేట్ మీటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఓఐ ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సత్తిపాండు రంగారెడ్డి, అధ్యక్షులు సలాది ఉ దయభాస్కరరావు, కార్యదర్శి మడిచెర్ల రవి రామకృష్ణ, ట్రెజరర్ నార్కెట్మిల్లి ప్రసాద్, ఏజెంట్లు యాల్ల సత్యనారాయణ, మాణిక్యాలరావు, సుందరం రాజా ,గంధం ముని జానకి రామయ్య ఇతర ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసిన స్థానిక ఐదవ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 30 మందికి పరీక్ష అట్టలను గ్రంథాలయాధికారి పులి దుర్గారావు బుధవారం అందజేశారు.సంఘ సేవకులు ఆలీ, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు విజయ నిర్మల, ఉపాధ్యాయిని పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దినఘనత వైఎస్ఆర్ ప్రభుత్వందే: జనసేనపార్టీ కన్వీనర్ జుత్తుగా నాగరాజు



కాళ్ల డిసెంబర్ 20, (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దిన ఘనత వైఎస్ఆర్ ప్రభుత్వందేనని నియోజకవర్గ జనసేనపార్టీ కన్వీనర్ జుత్తుగా నాగరాజు అన్నారు. మండలంలోని కోపల్లెలో జనసేన పార్టీ కాళ్ళ మండల ఉపాధ్యక్షులు గడి రాము, కోపల్లె గ్రామకమిటీ అధ్యక్షులు లంకా సురేష్, కాళ్ళ మండల కార్యదర్శి సాల ప్రభుదాస్ ల ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ ఉమ్మడి కార్యాచరణ లో భాగంగా జనంలోకి జనసేన ప్రతి ఇంటి గడపకి వెళ్లి ప్రతి ఓటరుకుకి ఎన్నికల గుర్తు మేనిఫెస్టో తో కూడిన కరపత్రం అందించి జనసేన, టీడీపీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి జనసేన టీడీపీ ఉమ్మడి కూటమికి మద్దతుగా నిలవాలని ప్రతి ఒక్కరిని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, కాళ్ళ మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, మేకా కాళీ చరణ్, గవర లక్ష్మి , విజయలక్ష్మి, తోట వాసు, గాదం నానాజీ , అల్లాడి బాలాజీ, ఎడవల్లి వెంకటేశ్వరరావు, పిల్లా బాబులు, దారపురెడ్డి కన్నబాబు, ఓగిరాల రాజేష్, షేక్ నదీమ్, ఇర్రింకి జగన్, అరిటాకుల సత్యనారాయణ, ఆరేటి దిలీప్ కుమార్ , కోటికలపూడి శివకృష్ణ , నరహరశెట్టి బాబీ, యర్ర రవి, సవరం సత్యకృష్ణ , రావూరి సునీల్, మొటూరి కృష్ణ , అంబల్ల వెంకటరమణ, కట్టా సతీష్ , నిమ్మల రాఘవ, ఈది డిమాండ్, నూకల భోగేంద్ర, కొమ్మన నాగబాబు, నాజాన అరుణ్, చిన్నయ్య, ఇప్పుల లింగేశ్వరరావు, వెంకటేష్, కొండేటి జయ, గనిశెట్టి సత్యనారాయణ జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడిగా విన్ స్టన్ బాబు




పాలకొల్లు, డిసెంబర్ 20, ప్రభాతవార్త : వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిలపల్లి విన్ స్టన్ బాబు పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్సీపీ యూత్ అధ్యక్షునిగా చిలపల్లి విన్ స్టన్ బాబు ను నియమించడం జరిగింది. బుధవారం పాలకొల్లు క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి గుడాల గోపి ని కలిసి పుష్పకుచ్ఛ%శీ% అందజేశారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు పొందిన మేలు తెలియపరచి, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గెలుపు దిశగా సేవలందించాలని ఆయన అన్నారు. వైఎస్సార్సీపి తదితర నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరోగ్యానికి జగనన్న అత్యధిక ప్రాధాన్యత



నరసాపురం రూరల్... ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న అతిపెద్ద కార్యక్రమం ఆరోగ్య శ్రీ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మండలంలోని చిట్టవరం గ్రామం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కొత్త పీచర్లతో స్మార్ట్ ఆరోగ్యం శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గంలోని చిట్టవరం గ్రామం నుండి బుధవారం పంపిణీ కార్యక్రమం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలురాయి కుటుంబానికి రూ: 5 లక్ష నుండి రూ:25 లక్షల రూపాయల వరకు పెంచడం అని ఆయన అన్నారు. దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 3,500 రకముల జబ్బులకు ఉ చితముగా వైద్యమును అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. ఇప్పుడున్న కార్డుల స్థానంలో నియోజకవర్గంలోని అర్హులందరికీ కొత్త కార్డులు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు, చిట్టవరం గ్రామంలో రూ:336 కోట్లు విలువగల 1,345 కార్డులను అందించమని అన్నారు. గ్రామంలో 160 మంది పేద ప్రజలకు కోటి రూపాయలు వైద్య పరంగా ఖర్చు చేసి నెల రోజులు పాటు రూ :పోషణగా 6.77 లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆయన అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో నూ10 వేలు సింగిల్ బెడ్ ఆసుపత్రులు నిర్మించి వైద్యాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని ఆయన అన్నారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా గ్రామాల్లోని ప్రజలందరికీ ఒకేరోజు వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం జనవరి నెలలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అతి పెద్ద కార్యక్రమం ఆరోగ్యశ్రీ అని ఈ అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిలేటి ఆనంద్,ఆత్మ చైర్మన్ కడలి రాంబాబు, ప్రజా ప్రతినిధులు మైల బత్తుల శ్రీను, చిన్నమిల్లి చందు ,కొల్లా శ్రీనివాస్, జక్కంపూడి నాని ,చల్లా సత్యనారాయణ,, అంతర్వేది నాగేశ్వరరావు ,ఏలూరి చంద్రశేఖర్, యడవల్లి కొండ, ఇన్చార్జి ఎంపీడీవో వి కె. వీరభద్రరావు,డా: వి. స్వరూప్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ అంటే యేసు ప్రభువుని ఆరాధించడం



కాళ్ల డిసెంబర్ 20 (ప్రభాతవార్త) : క్రిస్మస్ అంటే యేసు ప్రభువుని ఆరాధించడం అని... చిన్నారులు ఆనందోత్సాహాలతో కీర్తనలు చేశారు. మండలంలోని పెదఅమిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యేసు ప్రభువు పుట్టుక తదితర అంశాలపై చేసిననాటక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వేలాది మంది క్రైస్తవులు పాల్గొని క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విశేష ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దైవజనులు చెప్పిన విషయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

# పోర్టులకు భూసేకరణ, ఏపీఎంబికి వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** పోర్టులు,తత్సంబంధ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన భూముల సేకరణకు ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు(ఏపీఎంబీ)కు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి వేగవంతానికి ఏపీఎంబీ చట్టం–2019ని ప్రభుత్వం తీసుకొచ్చింది.దీని అనుసరించి మౌలిక సదుపాయాల కల్పన,పోర్టు ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి మూడు ప్రత్యేక వాహన నౌక(ఎస్‌పీవీ)లను ఏర్పాటు చేసింది.మూలపేట(భావనపాడు),మచిలీపట్నం, రామాయపట్నం పోర్టు అభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది.ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు(ఏపీఎంబీ)కు భూముల సేకరణకు తాజాగా ప్రభుత్వం పరిశ్రమలశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.వీటిని అనుసరించి రాష్ట్రంలో పోర్టులు,పట్టా, ప్రభుత్వ భూముల సేకరణకు ఏపీఐఐసీకి నిర్దేశించిన గైడ్‌లైన్స్ ఏపీఎంబీకి కూడా వర్తిస్తాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన భూముల సేకరణ,విక్రయాలు,లీజు కేటాయింపులపై నిర్ణయం తీసుకునే వీలు సంస్థకు చిక్కుతుంది.పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం సేకరించే భూములకు పునరావాస చట్టం–2013ను అనుసరించి పరిహారాన్ని నిర్దేశిస్తుంది.రైతులను సంప్రదించి భూముల ధరలను నిర్ణయించడానికి జిల్లా స్థాయిలో పర్చేజ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.దీనికి ఛైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, సభ్యులుగా ఆర్డీవో/సబ్‌కలెక్టర్లు,తహసీల్దార్,జిల్లా పరిశ్రమల కేంద్రం డీఎం ఉంటారు.స్పెషల్ కన్వీనర్‌గా ఏపీఎంబీ డిప్యూటీ కలెక్టర్ వ్యవహరిస్తారు.పర్చేజ్ కమిటీ నిర్దేశించిన ధరను పరిశీలించి ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదించాలి.ఆ తరువాతనే భూసేకరణ సాధ్యమవుతుంది.



క్యాండిల్ లైట్ సర్వీసులో సీఎం జగన్

# అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఒదిగి ఉండాలి : సిఎం జగన్

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి


**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఒదిగి ఉండాలని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ ఏప్లస్ ఇందిరాగాంధీ నగరం పాలక సంస్థ మైదానంలో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించింది.క్రైస్తవ సంఘాలకు చెందిన బోధకులు,క్రిస్టియన్ మైనార్టీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ఈ వేడుకల్లో భారీ క్రిస్మస్ కేకును సీఎం జగన్ కోశారు. క్యాండిల్ లైట్ ఉత్సవాలను ప్రారంభించారు.వివిధ రంగాల్లో క్రైస్తవ ప్రముఖులకు క్రిస్టియన్ మైనార్టీశాఖ ద్వారా అవార్డులను అందజేసారు.అంతకు ముందు ఆయన సభలో మాట్లాడుతూ కొంతంత ఉద్వేగానికి లోనవుతూ దేవుని దయ వలన ,ప్రజల దీవెనలతో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించారన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న మన దేవుడు నుంచి ఆశించేది ఒక్కటేనన్నారు.అధికారం వలన దర్పం పెరగ కూడదు.ప్రజలకు దగ్గరయ్యే కొద్ది ఒదిగి ఉండాలన్నారు. అధికారంలో ఉన్న వాళ్లు ప్రజలకు సేవకులు,వారి అవసరాలకు అనుగుణంగా ఇంకా,ఇంకా ఒదిగి పనిచేయాలన్నారు.ప్రజలకు అవసరమైన సేవలను అందించాలన్నారు.దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలత తాను ఈ స్థానంలో ఉన్నా నన్నారు. ఇంకా గొప్ప సేవ చేసే అవకాశం తకను ఇవ్వాలని మనసారా కోరు కుంటున్నట్లు ఆయన ఆకాం క్షించారు.దేవుని దయ ,ప్రజల చల్లని దీవెన ఉన్నంత కాలం పారదర్శకంగా ప్రభుత్వాన్ని నడిపిస్తానన్నారు.దేవుని దయతో తోడుతో ప్రజలందరి దీవెనలత తాను ఈ స్థానంలో ఉన్నానన్నారు.తనకింకా గొప్ప సేవ చేసే అవకాశ: తనకు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన ఆకాంక్షించారు.తనకింకా ఒదిగి పనిచేస్తానన్నారు.ఇలా చేయడం వలన ప్రజలు మనంతో బింకం లేకుండా దగ్గరవుతారన్నారు.ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ప్రజల మన్ననలు,దేవుని దయతో రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి బాటలో తన అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు, ఒద్దిక, సహనం ప్రతి క్రైస్తవుడికి ఉండాలన్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. మత ప్రముఖులు రెవరెండ్ రాజారావు ఆధ్యాత్మిక ప్రవచనాన్ని క్లుప్తంగా చేసారు.మైనార్టీ సంక్షేమ శాఖ నిర్మించిన నిధులతో స్మశానాల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నారు. చర్చిల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.మైనార్టీ విభాగం ప్రత్యేక మంత్రి కార్యదర్శి ఇంతియాజ్, మైనార్టీ సంక్షేమ శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా,హోంమంత్రి తానేటి వనిత, స్త్రీ శిశుసంక్షేమశాఖా మంత్రి ఉషశ్రీచరణ్,ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్,ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్:,ఎంపీ నందిగామ సురేష్,నామినేషన్లకు చెందిన రెవరెండ్లు పాల్గొన్నారు.ఎంఎల్‌ఏలు,ఎంఎల్సీలు,క్రైస్తవ మత ప్రముఖులు రాజారావు,క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీతో కలిసి ఆయన తేనీటి విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ డినామినేషన్లకు చెందిన రెవరెండ్లు పాల్గొన్నారు.అయితే నిర్వాహక బాధ్యతలను చేపట్టిన కొందరు నాయకులు కొన్ని డిమానినేషన్లను వారి,వివిధ క్రైస్తవ సంఘాల వారిని,గతంలో క్రిస్మస్ వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన నాయకులు,దైవజనులను ఉద్దేశపూర్వకంగా తీసుకుని వెళ్లలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. వీరిలో కొందరు సీఎం జగన్ సన్నిహితులను నిర్వాహకులు పట్టించుకోలేదని,కొందరు నాయకులు పేర్కొన్నారు చేసిన వారికే అధికారులు ఆహ్వానాలు పంపారనే అభియోగాలున్నాయని,అయితే ఇందులో సీఎం జగన్ ప్రత్యక్ష ప్రమేయం లేదని భావిస్తున్నామని,ఆయన మళ్లీ అధికారంలోకి రావాలని ప్రార్థిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు.

# సత్వరమే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలి : మంత్రి పెద్దిరెడ్డి

## - వచ్చే ఏడాది పోలవరంలో ఒకయూనిట్ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తి

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 20, ప్రభాతవార్త :** ౧ైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయటంతో తాత్సారం చేయవద్దని రైతుల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిశీలించి విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయాలని రాష్ట్ర ఇంధన, అటవీ పర్యావరణ, శాస్త్రసాంకేతిక, గనులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో బుధవారం ఆయన ఇంధనశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు పగటి పూట 9గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మిగిలిన రాష్ట్రాలతో పోల్చితే ఈవిషయంలో మన రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈఏడాది కృష్ణపట్నం, ఎన్‌టిపిఎస్ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. పీక్‌లోడ్ అవసరాల కోసం పంప్డ్‌స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా అదనపు విద్యుత్ ఉత్పతికి కృషిచేస్తున్నామని, ఇవి వినియోగంలోకి వస్తే రాష్ట్ర అవసరాలు తీరటంతోపాటు, ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను విక్రయించే సామర్ధ్యం సాధిస్తామన్నారు. తక్కువ ఖర్చుకు విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు సోలార్ విద్యుత్‌పై దృష్టిసారించామని, ఇందుకోసం కేంద్రప్రభుత్వ



సంస్థ సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నామని, 7200 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ రూ.2.49కి కొనుగోలు చేయనున్నట్లు మంత్రి వివరించారు. వచ్చే ఏడాది నుండి పోలవరంలో ఒకయూనిట్ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనున్నామని పెద్దిరెడ్డి తెలిపారు. జగనన్న కాలనీలకు విద్యుత్ సరఫరాను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా పలు అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈకార్యక్రమంలో జెన్కో యండి, ట్రాన్స్‌కో జెయండి కెవిఎన్. చక్రధరబాబు, డిస్కం సియండిలు ఐ.పృధ్వీతేజ్, కె.సంతోష్‌రావు, పద్మజనార్ధన్‌రెడ్డి, ఇంధనశాఖ సంయుక్త కార్యదర్శి కుమార్‌రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీలో అలుకలు

>> జిక వర్గంలో ఉన్న వ్యత్యాసాలును వసంత ఉపకరించుకుని దేవినేని ఉమాపై 2019 ఎన్నికల్లో గెలిచారు.దీనికి జగన్ ఇమేజ్ తోడ్పైంది.ఆయన స్థానికుడనే భావన నియో జకవర్గంలో ఉంది.అయితే ఆయనకు గెలిచిన దగ్గర నుంచి జోగిరమేష్‌నుంచి ప్రతికూలత తలెత్తింది. అయితే సిఎం జగన్‌తో ఉన్న వ్యక్తిగత సంబం ధాలు, వ్యాపార పరమైన మైత్రి కారణంగా ఆయన పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు.అయితే ఆయన అభ్యర్థిగా మారుస్తారనే సమాచారం ప్రచారం రావడంతో వసంత తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించి హైదారాబాద్ వెళ్ళిపోయారు.వసంత మైలవరం నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళితే అధికార పార్టీకి ఒక సామా జిక వర్గంతో పలువురు దూరమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషణలు కీలకంగా జరిగాయి.ఈ క్రమంలో వసంతను అధిష్టానం బుజ్జగించే ప్రయత్నంలో పడింది. టిడిపికి గట్టి పట్టున్న నందిగామ నియోజకవర్గంలో వైకాంగ్రెస్ అభ్యర్ధిగా గెలిచిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మార్చి సీఎం అంగరక్షకుడిగా ఉన్న ఒక అధికారి సమీపం బంధువు టిక్కెట్టు ఇస్తారనే ప్రచారం నేపథ్యంలో నియోజకవర్గంలో సామాజిక సమీకరణలు మారుతున్నాయి.డాక్టర్ జగన్ సోదరుడు డాక్టర్ అరుణ్ ఎంఎల్‌సీగా ఉన్నారు.సీఎం జగన్‌కు మొండితోక బ్రదర్స్ అత్యంత సన్నిహితులు.వారు మార్పు ప్రచారంపై మౌనంగానే ఉన్నారు.అయితే వీరిద్దరు పార్టీ దూరమయితే మళ్లీ నందిగామ టిడిపి చేతిలోకి వెళ్తుందనే అభిప్రాయాన్ని క్యాడర్ వ్యక్తం చేస్తోంది.అంతే కాకుండా నియోజకవర్గంలో సంఖ్యాపరంగా అంతగా బలీయంగా లేని ఎస్సీ వర్గం నుంచి అభ్యర్దిని పోటీకి నిలుపుతామనడం సరికాదనే వాదన ప్రచారంలో ఉంది.అయితే నందిగామ అభ్యర్ధిని మార్చే ఆలోచన లేదని సీఎం జగన్ ఆయనకు వాగ్దానం చేసినట్లు సమాచారం.ఆ తరువాతనే నందిగామలో సామాజిక సాధికారత యాత్రను నిర్వహించారంటున్నారు.

ఇక జగ్గయ్యపేట నుంచి అధికార పార్టీ అభ్యర్థిగా ఉన్న సామినేని ఉదయభాను మార్పు కథనాలు అక్కడి పార్టీ క్యాడర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది.గత ఎన్నికల్లో ప్రజలు సామినేని ఉదయభానును గెలిపిస్తే,భారీగా టీడీపీ ఎంపీ అభ్యర్ది కేశినేని నానికి భారీమేజార్టీ ఇచ్చారు.ఇదే ఆయన నాని గెలుపుకు కారణమైంది.కేవలం పార్టీ ఎవ్వరిని నిలబడితే వారికి ఓట్లు వేసే రీతిలో మైలవరం, జగ్గయ్యపేట,నందిగామల్లో ప్రజలు లేరని గ్రహించాలని అధికార పార్టీ కార్యకర్తలు వా ఖ్యానిస్తున్నారు.

# చింతపల్లిలో నేడు సిఎం వైఎస్ జగన్ పర్యటన

## సభకు సర్వం సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం

**పాడేరు,డిసెంబర్20,ప్రభాతవార్త:** ఈనెల 21వ తేదీన గురువారం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి చింతపల్లిలో పర్యటించనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేసారు.సిఎం ప్రసంగించనున్న సభాప్రాంగణాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేసారు.ప్రజా ప్రతినిధులు,గిరిజనులు సభలో ఆశీనులు అయ్యేందుకు కుర్చీలను ఏర్పాటు చేసారు.అలాగే వైసిపి రంగుల టెంటులతో సభా ప్రాంగణాన్ని సర్వం సిద్ధం చేసారు.సిఎం వైఎస్ జగన్ ప్రసంగించనున్న సభా ప్రాంగణాన్ని అంతా భారీ పోలీసు బందో బస్తును ఏర్పాటు చేసారు.సిఎం సభా ప్రాంగణం అంతా పోలీసులు స్వాదీనం చేసుకున్నార,అలాగే హెలికాప్టర్ ప్రాంగణనాన్ని పోలీలు ఆధీనంలోకి తీసుకున్నారు.అలాగే సిఎం జగన్ సందర్శించనున్న చింతపల్లి గిరిజన సంక్షేమ హైస్కూల్ ను సైతం పోలీలు స్వాధీనం చేసుకున్నారు.సిం జగన్ పర్యటనలో చింతపల్లి మండల కేంద్రంలో పోలీసు బలగాలతో భారీ బందో బస్తు నిర్వహిస్తున్నారు.చింతపల్లి చుట్టు ప్రక్కల ప్రదేశాలను అలాగే అడవుల నుంచి వచ్చే మార్గాలను పోలీసు బలగాలు నిఘా పెట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.సిఎం జగన్ చింతపల్లి పర్యటన సందర్భంగా సుమారు పదిహేను వందలకు పైగా పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.దీంతో చింతపల్లి మండల కేంద్రం అంతా పోలీసుల వలయంలో వారి ఆధీనంలో ఉంది.అంతేకాకుండా చింతపల్లి చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.సిఎం సర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.సిఎం చింతపల్లి పర్యటన సభా ఏర్పాట్లను హెలిప్యాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,పాడేరు ఐటిడిఎ పిఒ అబిషేక్.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ,ఆర్అండ్‌బి ఈఈ బాలసుందరబాబు,స్థానిక ఎఎస్పీ వివిద శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చింతపల్లిలో పర్యటనకు హెలికాప్టర్‌లో వస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి చౌడపల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సిఎం హెలికాప్టర్ దిగనుంది.హెలిప్యాడ్ ప్రదేశం నుంచి వాహనంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ కు వెళ్లనున్నారు.అక్కడ నుంచి సభావేధక వద్దకు వాహనంలో రోడ్డు మార్గంలో సిఎం జగన్ రానున్నారు.దీంతో సిఎం కాన్వయ్ వాహనాలకు సంబందించిన ట్రైయిల్ రన్ భద్రతా సిబ్బంది బుధవారం నిర్వహించారు.సిఎం జగన్ వాహనం చుట్టూ ఏవిధంగా భద్రతా సిబ్బంది ఉంటారో ఎలా వెళ్లానే దానిపై భద్రతా సిబ్బంది ట్రయిల్‌రన్ చేసారు. ఈనెల 21వ తేదీన అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి పర్యటించనున్నారు.గురువారం 21వ తేదీ ఉదయం 8.30 గంటలకు సిఎం నివాసంనుంచి గన్నవరం విమానాశ్రయానికి రోడ్డు మార్గంలో ఉదయం 8.50నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారని అక్కడ నుంచి విమానంలో ఉదయం తొమ్మిది గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి విశాఖపట్నం విమానాశ్రయం కు ఉదవయం 9.50 నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారన్నారు.విశాఖపట్నం ఎయిర్ పోర్టు నుంచి ఉదయం 10గంటలకు హెలికాప్టర్‌లో అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామానికి హెలికాప్టర్‌లో సిఎం వైఎస్ జగన్ బయలేదేరి ఉదయం 10.30 నిమిషాలకు హెలికాప్టర్‌లో 10.30 నిమిషాలకు సిఎం చేరుకుంటారు.10.30 నుంచి 10.40 నిమిషాల వరకూ ప్రజాప్రతినిధులతో ఇంట్రాక్షన్ సిఎం కానున్నారు.హెలీప్యాడ్ స్థలం నుంచి 10.45 నిమిషాలకు చౌడుపల్లి గ్రామం నుంచి సిఎం రోడ్డు మార్గంలో చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ బాలురు-1 (చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎదురుగా ఉన్న) వద్దకు 10.50 నిమిషాలకు సిఎం చేరుకుంటారని అక్కడ హైస్కూల్‌లో 10.50 నిమిషాల నుంచి 11.05 నిమిషాల వరకూ గిరిజన విదా ్యర్ధులతో ముఖాముఃి సిఎం మాట్లాడిన అనంతరం విద్యార్ధులకు సిఎం వైఎస్ జగన్ ట్యాబ్‌లను అందజేయనున్నారు.అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 11.10 నిమిషాలకు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానం వద్దకు సిఎం చేరుకుంటారన్నారు.11.10 నుంచి 11.15నిమిషాల వరకూ కాలేజీ మైదానం చేరుకుంటారు..11.20 నిమిషాలకు సిఎం సభా ప్రాంగణం వద్దకు చేరుకుని 12.30 నిమిషాల వరకూ వివిద కార్యక్రమాలను సిఎం ప్రారంభించి ప్రసంగించనున్నారు.



# ఇసుక స్కామ్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబర్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక స్కామ్‌లో నిందితునిగా ఉన్న మాజీ సీఎం చంద్రబాబు తనకు ముందస్తు బెయిల్ కావాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం వాదనలు ముగిసినట్లు వెల్లడించింది.ఈ అంశంపై తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వు చేసింది.ఉచిత ఇసుక పాలసీ మాటున చంద్రబాబు పలు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఏపీ సీఐడీ నమోదు కేసుచేసింది.ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో నిన్న సీఐడీ తరపు వాదనలు విన్న హైకోర్టు విచారణను నేటికి వాయిదా వేసింది.బుధవారం ఈ కేసు విచారణ సందర్భంగా చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ద లూథ్రా వాదనలు విన్పించారు.చంద్రబాబుపై సీఐడీ చేసిన అభియోగాలను ఆయన ఖండించారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పాలసీలను తప్పుపట్టడం,నేరాభియోగం చేయడం వెనుక ఉద్దేశపూర్వక అభియోగం,కుట్ర ఉన్నాయన్నారు చంద్రబాబుపై సీఐడీ నేరాభియోగం పూర్తి నిరాధారమని వివరించారు.ఈ కేసులో సీఐడీ తరపున వాదించిన అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదిస్తూ ఇసుక పాలసీని అడ్డం పెట్టుకుని చంద్రబాబు పలు అవకతవకలకు పాల్పడ్డారని అభియోగించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు.ఈ కేసులో ఇరు వర్గాల వాదోపవాదాలు విన్న హైకోర్టు న్యాయ మూర్తి తీర్పును రిజర్వుచేసినట్లు ప్రకటించారు.

# అంచనాలకు మించి జనం

## జనసునామీని తలపించిన పోలిపల్లి సభా ప్రాంగణం

## యువగళం బహిరంగసభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

**విశాఖపట్నం,ప్రభాతవార్త ప్రతినిధి** యువగళం సభకు ఆహ్వానించిన కింజరపుఅచ్చెన్నాయుడు, టిడిపిజాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు, యువనాయకులు నారాలోకేష్‌కు, టిడిపి పెద్దలు, తెలుగుమహిళలు, తెలుగుదేశం కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక నమస్సుమాంజలి అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. పిఎసి చైర్మన్‌నాదెండ్ల జోహార్,జనసేన శ్రేణులు, వీరమహిళలకు శుభాభివందనం, సోదరుడు నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనన్ను సభకు ఆహ్వానించినప్పుడు నేను ఒక్కటే చెప్పాను,226 రోజులు, 3132 కి.మి.నడిచినందువల్ల యాత్ర ముగింపుసభలో ఆయనే ఉండాలి అన్నాను. నువ్వుఉండాలని లోకేష్ ఆహ్వానించాను,నాలుగు దశాబ్ధాల సుదీర్ఘ అనుభవజ్ఞుడు చంద్రబాబు నన్నుకోరడంతో ఇక్కడకు వచ్చానన్నారు. లోకేష్ యువగళం జగన్లఆంటి ఆషామాజీ పాదయాత్రకాదు, మాటల యాత్రకాదు,చేతల యాత్ర. ఈ సందర్భంగా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. నేను నడుద్దామంటే నడిచే పరిస్థితి లేదు. పాదయాత్ర వల్ల చాలా మంది కష్టసుఖాలు తెల్సుకోవచ్చు. అలలాంటి అవకాశం నాకు రానందుకు భాధపడుతున్నాను, గాని లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసినందుకు ఆనందంగా ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పొట్టిశ్రీరాములు బలిదానం త్యాగ ఫలం , భారతదేవానికి స్ఫూర్తినిచ్చిన నేల ఇదన్నారు. గతంలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రావాలి ఉవ్విళ్లూరేవారు.ఐఎఎస్ అకాడమీల్లో ఎపి మోడల్ స్టేట్ వెళ్ళాలని చెప్పేవారు, ఇప్పుడు ఎందుకు వెళ్ళకూడదో జగన్‌మోడల్ చూపిస్తున్నారన్నారు. -పాదయాత్ర అన్ని వర్గాల ప్రజల మధ్య విజయవంతంగా కొనసాగింది. ఇది యువగళం పాదయాత్ర ముగింపు సభ కాదు అని వైసిపి అంతియాత్రకు ఆరంభ సభ అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు వైసిపిలో తమకు జరిగిన అన్యాయం. ఇబ్బందులను గుర్తుపెట్టుకోవాలని, 1982లో ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపునకు కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా విశేష స్పందన వచ్చిందన్నారు.అధే విధంగా నేడు యువగళం పాదయాత్రకు అంతటి విశేష స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందని బాలకృష్ణ అన్నారు. యువనేతకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలిపారు. పవన్‌కళ్యాణ్ తన జీవితాన్ని సినిమాకే కాకుండా ప్రజా సమస్యలపై పోరాటానికి అధికంగా కేటాయించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు తన విజన్‌తో ఐటి, డ్వాక్రాను తీసుకొచ్చారన్నారు. ప్రపంచ దేశాలకు చంద్రబాబు తన విజన్‌ను పరిచయం చేసారన్నారు. జగనో ్మహనరెడ్డి రాష్ట్రానికి హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, విధ్వంసాలు, కూల్చివేతలను పరిచయం చేసారని ఎద్దేవా చేసారు. జగన్‌మోహానరెడ్డి రాష్ట్రాభివృద్ధిని నిర్వీర్యం చేసి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసాడన్నారు.రానున్న ఎన్నికల్లో సుపరిపాలనకు స్వాగతం పలకాలని, ఎవరికీ భయపడాల్సి న పనిలేదన, రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రజలంతా నడుం బిగించాలని, ఎవడు అడ్డొస్తాడో మేం చూస్తా- మీరు ముందడుగు వేయండన్నారు. నేల ఈనిందా-ఆకాశానికి చిల్లుపడిందా-భిమిలి నుంచి సముద్రం పోఇపల్లికి వచ్చిందా అన్నట్టు సభాప్రాంగణానికి జనం తరలివచ్చారని కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నారాలోకేష్ చంద్రబాబు వారసుడేకాదు..రాజకీయ పరిణతి కలిగిన నాయకుడని కుప్పం సభలోనే చెప్పాఉ, పాదయాత్రలో నారాలోకేస్ బలమైన సైనికుడు అని కూడా రుజువు చేసాడని, జగన్మోహనరెడ్డి పాదయాత్రకు మేం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, యువగళంపై సైకో జగన్మోహన్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించాడో రాష్ట్రమంతా చూసిందని, పాదయాత్రద్వారా ప్రజల్లో ఎండగట్టాడు...యువతకు భరోసానిచ్చాడన్నారు. చంద్రబాబు పైసా అవినీతి చేయకపోయినా జగన్మోహనరెడ్డి అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైళ్ల పెట్టాడని, 2024 ఎన్నికల్లో చంద్రబాబు, పవన్‌కలుస్తారని వైసిపి సైకోలు ఊహించలేదన్నారు. మూర్ఖుడు జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించడానికి టిడిపి, జనసేన ఏకం కావాల్సి న చారిత్రాత్మ అవసరం ఏర్పడిందన్నారు. యువగళం ద్వారా రాష్ట్రానికి దశ, దిశ చూపేందుకు నారా లోకేస్ అనేక అడ్డంకులు దాటారని, రాష్ట్రాన్ని బాగుచేయాలనే సంకల్పంతోటిడిపి, జనసేన నాయకులు ఒక్కటయ్యారన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించడమే ప్రధాన అజెండాగా ముందకు కదులుతున్నారు. ఉత్తరాంధ్రను రాజధానిగా చేస్తానని ఉద్యోగం. ఉపాధి, పరిశ్రమలు తీసుకురాకపోగా మా ప్రాంతాన్ని దోచుకుని,



దాచుకున్నారని ఆరోపించారు. పెట్టుబడుల సదస్సు పెట్టి రూ.18.5లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పి ఒక్క పరిశ్రమకూడా పెట్టలేదని విమర్శించారు.పరిశ్రమలు ఎక్కడ అని అడిగితే పరిశ్రమల శాఖ మంత్రి కోడిగుడ్డ అని వాగుతున్నాడని పేర్కొన్నారు.విజనరీ చంద్ర బాబు, కష్ట వస్తే నేనున్నా అని వచ్చే పవన్‌కళ్యాణ్ కలయిక ఎపికి స్వర్ణయుగం రాబోతోందన్నారు. యువగళాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబుపై తప్పుడు కేసుపెట్టి 53 రోజులు జైల్లోపెట్టారని, భునేశ్వరమ్మ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంతో నిజమే గెలిచిందన్నారు.

# జాతీయ రహదారిపై వాహనాలను దగ్ధం చేసిన మావోయిస్టులు

**చింతూరు డిశంబర్ 20 ప్రభాతవార్త** మావోయిస్టులు బుధవారం రాత్రి ఛత్తీస్‌ఘడ్-ఎపి సరిహద్దుల్లోని యన్.హెచ్.30 జాతీయ రహదారిపై వాహనాలను దగ్ధం చేశారు.ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్ నుండి విజయవాడ వైపు వస్తున్న గన్నవరం డిపోకు చెందిన ఎపియస్ ఆర్టీసి బస్సుతో పాటు ఒక లారీ,కారును కుంటకు సమీపంలోని పందిగుండ,ఆసిరిగూడ గ్రామాల మధ్య దగ్ధం చేయగా,చింతూరు భద్రాచలం రహదారిపై చింతూరు మండలం వీరపురం సమీపంలో ఒక కారును దగ్ధం చేశారు.దంతెవాడ జిల్లా ఆసిరిగూడ



సమీపంలో సైతం రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న వాహనాలను దగ్ధం చేశారు.మావోయిస్టుల వారోత్సవాల నేపద్యంలో మన్యం ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తాత్కలికంగా నిలిపివేశారు.చింతూరు-భద్రాచలం మధ్య వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు.

# క్వాలిటీ కౌన్సిల్‌తో ఒప్పందం

>> సీడ్ - టూ - సేల్ అనే కాన్సెప్ట్ లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరా, వ్యవసాయ నాణ్యతా పరీక్షలు,రైతు క్షేత్ర పాఠశాలలు, పొలం బడి ద్వారా రైతులకు సలహాలు అందించటం, వ్యవసాయ యంత్రాల సరఫరా, ఇ-క్రాప్ బుకింగ్, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు, పశు సంవర్ధక సేవలు, ఆక్వా సెక్టార్ సేవలు, బ్యాంకింగ్ సేవలు మొదలగు సేవలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో అమలులో ఉన్న రైతు భరోసా కేంద్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు.రాష్ట్రంలో రైతులకు ముందుగా పరీక్షించిన ఇన్‌పుట్‌లు మాత్రమే చేరేలా మార్కెట్ నుండి నకిలీ ఇన్ పుట్‌లను తొలగించే లక్ష్యంతో రాష్ట్రంలో నియోజకవర్గ స్థాయిలో 147 ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్‌లు, 13 జిల్లా స్థాయి ల్యాబ్‌లను, 4 ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, హార్టీకల్చర్ క్రింద ఉన్న ప్రతీ ఎకరం భూమి క్రాప్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేస్తున్నామన్నారు. హార్టీకల్చర్ విషయానికొసేనత వివిధ రకాల పండ్లు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయల పంటలు, కొబ్బరి, జీడీ, కోకో వంటి పంటలు బొప్పాయి, టమాటో, కొబ్బరి ఆయిల్ ఫామ్ ఉత్పాదకతలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో, అరటి, స్వీట్ ఆరంజ్, వంకాయ మరియు మిరపకాయ ఉత్పాదకతలో రాష్ట్రం 2వ స్థానంలో మామిడి, జీడి, ఉల్లి ఉత్పాదకతలో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా క్యూసీఐ చైర్ పర్సన్ జాక్సే షా, మాట్లాడుతూ యువతను శక్తివంతం చేయడానికి గౌరవ్ కాల్‌లో విక్షిత్ భారత్ కోసం సమగ్ర నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో దోహదపడే అవకాశాన్ని అందించడానికి క్యూసీఐ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో చురుకుగా సహకరిస్తుందని చెప్పారు. ఈ సహకారం సామర్థ్యం పెంపు, జ్ఞాన భాగస్వామ్యంపై దృష్టి పెడుతుందన్నారు. దీర్ఘకాలికంగా నాణ్యత హామీ పద్ధతులను స్వతంత్రంగా నిర్వహించడానికి రాష్ట్ర సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటితో పాటు గున్నట్ట గురుకులం వంటి క్యూసీఐ చేపట్టిన వివిధ యువజన సాధికారత కార్యక్రమాల వల్ల కూడా ఆంధ్రప్రదేశ్ యువత ప్రయేజనం పొందుతుందని జాక్సే షా అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఆర్ బి కె స్పెషల్ కమీషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, మార్కెటింగ్ సహకార శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ జాక్సే షా, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ రాజేష్ మహేశ్వరీ, హార్టీ కల్చర్, సెరీకల్చర్ శాఖల కమీషనర్ ఎస్ శ్రీధర్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హరి కిరణ్, ఆంధ్ర ప్రదేశ్ సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి మరియు సహకార శాఖ కమీషనర్ బాబు ఎ తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయంలో అభివృద్ధితో పాటు నాణ్యమైన ఉత్పత్తుల సాధనకు సంబంధించిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఒప్పంద పత్రాలను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణద్వివేది క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ జాక్సే షాకు అందించారు.







## ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు
# 10 ఫ్రాంచైజీలు సిద్ధం

### వేలంలో 77 మందిని కొనుగోలు చేసిన టీమ్‌లు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలం దుబాయ్ వేదికగా ఘనంగా జరిగింది. మొత్తం 333 మంది ఆటగాళ్లు బరిలో నిలవగా, ఆయా ఫ్రాంచైజీలు 77 మందిని వేలంలో కొనుగోలు చేశాయి. ఆస్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే రికార్డు స్థాయి ధర పలికాడు. అలాగే కొత్త ఆటగాళ్లకు కూడా వేలంలో భారీగా రేటు పలికడం విశేషం. వేలం ముగిసిన అనంతరం ఏ జట్టులో ఎవరు ఉన్నారో అనేది వెల్లడైంది.

**హైదరాబాద్ సన్ రైజర్స్ టీమ్**

సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లో అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ ప్రీత్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీశ్ కుమార్‌రెడ్డి, అభిషేక్‌శర్మ, మార్కో జాన్సన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, షాబాజ్ అహ్మద్, భువనేశ్వర్ కుమార్, ఫజల్ హక్ ఫారూఖీ, టి నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, కమిన్‌స, ట్రావిస్ హెడ్, జయదేశ్ ఉనద్కత్, వనిందు హసరంగ, ఆకాశ్ సింగ్, సుబ్రమణ్యన్ ఉన్నారు.

**ముంబాయి ఇండిన్స్ టీమ్**

ముంబయి ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్య (కెప్టెన్), రోహిత్ శర్మ, డేవాల్డ్ బ్రెవిస్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ తెందూల్కర్, రొమారియో షెఫర్డ్, షామ్స్ ములానీ, నేహాల్ వధేరా, జస్‌ప్రీత్ బుమ్రా, కుమార్ కార్తికేయ, పీయూష్ చావ్లా, అకాశ్ మధ్వాల్, బెరెన్ డార్ఫ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షాన్ మధుశంక, నువాన్ తుషారా, శ్రేయస్ గోపాల్, అన్షుల్ కంబోజ్, నమన్ దిర్, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మలు ఉన్నారు.

**చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో..**

ఎంఎస్ ధోనీ (కెప్టెన్), డేవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వి, శార్దూల్ ఠాకూర్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రచిన్ రవీంద్ర, అరవెల్లి అవనీష్‌రావు, అజింక్య రహానె, షేక్ రషీద్, రవీంద్ర జడేజా, మిచెల్ శాంట్నర్, మొయిన్ అలీ, శివమ్ దూబే, నిశాంత్ సింధు, అజయ్ మధ్వల్, రాజ్యవర్ధన్ హంగార్గేకర్, దీపక్ చాహర్, మహీశ్ తీక్షణ, ముఖేశ్ చౌదరి, ప్రశాంత్ సోలంకి, సీమర్‌జిత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, మతిశా పతిరన ఉన్నారు.

**ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్**

ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్‌లో రషభ్ పంత్, డేవిడ్ వార్నర్, పృథ్వీ షా, యశ్‌ధూల్, అభిషేక్ పొరెల్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబె, విక్కీ ఓస్త్వాల్, అన్రిచ్ నోర్జే, కులదీప్ యాదవ్, లుంగి ఎంగిడి, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ, ముఖేశ్ కుమార్, కుమార్ కుశాగ్ర, జాయ్ రిచర్డ్ సన్, హ్యారీ బ్రూక్, సుమిత్ కుమార్. షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్, సాత్విక్ చికార, రిషిక్‌దార్ ఉన్నారు.

**గుజరాత్ టైటాన్స్ టీమ్**

గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో డేవిడ్ మిల్లర్, శుభమన్ గిల్ (కెప్టెన్) మాథ్యూ వేడ్, వృద్ధిమాన్ సహా, కేన్ విలియమ్సన్, అభినవ్ మనోహర్, సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, విజయ్ శంకర్, జయంత్ యాదవ్, రాహుల్ తెవాతియా, మహ్మద్ షమి, నూర్ అహ్మద్, సాయి కిషోర్, రషీద్ ఖాన్, జోష్ లిటిల్, మెహిత్ శర్మ, స్పెన్సర్ జాన్సన్, షారూఖ్ ఖాన్, ఉమేశ్ యాదవ్, రాబిన్ మిజ్, సుషాతంత్ మిశ్రా, కార్తిక్ త్యాగి, అజ్మతుల్లా ఒమర్జాయ్, మనవ్ సుతార్‌లు ఉన్నారు.

**కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్**

కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్‌లో నితీశ్ రాణా, రింకు సింగ్, రహ్మానుల్లా గుర్బాజ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), జేసన్ రాయ్, అనుకుల్ రాయ్, అంద్రె రసెల్, వెంకటేశ్ అయ్యర్, సుయాశ్ శర్మ, హర్షిత్ రాణా, సునీల్ నరైన్, వైభవ్ అరోడా, వరుణ్ చక్రవర్తి, మిచెల్ స్టార్క్, ముజీబుల్ రెహ్మాన్, రూథర్ ఫోర్డ్, అటిస్కన్, మనీశ్ పాండే, కేఎస్ భరత్, చేతన్ సకారియా, అగస్త్య రఘువన్షి, షకిబ్ హుస్సేన్, రమణ్‌దీప్ సింగ్‌లు ఉన్నాయి.

**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ టీమ్**

ఈ టీమ్‌లో కేఎల్ రాహుల్ (కెప్టెన్), దేవ్‌దత్ పడిక్కల్, క్వింటన్ డికాక్, నికోలస్ పూరన్, అయుష్ బదౌని, దీపక్ హుడా, కృష్ణప్ప గౌతమ్, కృనాల్ పాండ్య, కైల్ మేయర్స్, మార్కస్ సాయినిస్, ప్రేరక్ మన్కడ్, యుధ్‌విర్ సింగ్, మార్క్ వుడ్, మయాంక్ యాదవ్, మోసిన్ ఖాన్, రవిబిష్ణోయ్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రా, నవీనుల్ హక్, వివమ్ మావి, ఎం సిధార్ద్, డేవిడ్ విల్లే, అర్షిన్ కులకర్ణి, అస్టన్ టర్నర్, మహ్మద్ అర్షద్ ఖాన్‌లు ఉన్నారు.

**పజాబ్ కింగ్స్**

పంజాబ్ కింగ్స్‌లో శిఖర్ ధావన్ (కెప్టెన్), జితేశ్ శర్మ, జానీ బెయిర్ స్టో, ప్రభ్ సిమ్రన్ సింగ్, లివింగ్ స్టోన్, హర్‌ప్రీత్ భాటియా, అథర్వ తైడే, రిషి ధావన్, సామ్ కరణ్, సికిందర్ రజా, శివమ్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్షదీప్ సింగ్, కాగిసో రబాడ, నాథన్ ఎలిస్, రాహులన చాహర్, విద్వత్ కావేరప్ప, హర్షల్ పటేల్, రిలీ రొసోవ్, క్రిస్ వోక్స్, శశాంక్ సింగ్, విశ్వనాధ్ ప్రతాప్ సింగ్, అషుతోష్ శర్మ, ప్రిన్స్ చౌదరి, టోనీ త్యాగరాజన్ ఉన్నారు.

**రాజస్థాన్ రాయల్స్ టీమ్**


ఈ టీమ్లోఓ సంజు శాంసన్ (కెప్టెన్), జోస్ బట్లర్, హెట్‌మయర్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, కునాల్ రాథోడ్, డొనొవాన్ పెరీరా, రవిచంద్రన్ అశ్విన్, కులదీప్ సేన్, నవదీప్ సైని, ప్రసిద్ కృష్ణ, సందీప్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, యుజువేంద్ర చాహల్, అడమ్ జంపా, అవేశ్‌ఖాన్, రోవ్‌మన్ పావెల్, శుభమ్ దూబె, నాంద్రీ బర్గర్, టామ్ కోహ్లార్ కాడ్‌మోర్, అబిద్ ముస్తాక్

**రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్**

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో డుప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మ్యాక్స్‌వెల్, విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేశ్ కార్తిక్, సుయాశ్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లామ్రోర్, కర్ణ్ శర్మ, కామెరూన్ గ్రీన్, మనోజ్ భాంగే, మయాంక్ దగార్, వైశాఖ్ విజయ్‌కుమార్, అకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్, లాకీ ఫెర్గూసన్, టామ్ కరన్, సౌరభ్ చౌహాన్, స్వప్నిల్ సింగ్ ఉన్నారు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.